**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 230 | శనివారం, మార్చి 22, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


# బడ్జెట్‌పై మాటల యుద్ధం

## శాసనసభలో బడ్జెట్‌పై హరీశ్‌రావు, భట్టి మధ్య ఢీ అంటే ఢీ

**ఆర్థిక మాంద్యం కాదు.. మీ బుద్ధి మాంద్యం: మాజీ మంత్రి హరీశ్**

**ఆర్థిక విధ్వంసం చేసిన మీరా విమర్శించేది?: భట్టి వి**

**ఆర్థిక మాంద్యం కాదు.. మీ బుద్ధి మాంద్యం: మాజీ మంత్రి హరీశ్**

**అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చలో మాజీ మంత్రి హరీశ్ ధ్వజం**

**అంతా తనకే తెలుసనుకునే సీఎం.. అజ్ఞానంతో ఆదాయం దిగజారింది**

**పాలన చేతకాక నెగెటివ్ రిజల్ట్.. బడ్జెట్ అంకెలు, లెక్కలన్నీ ఉత్తవే**

**ఆరు గ్యారంటీలకు దిక్కులేదు గానీ.. అందాల పోటీలా?**

**అబద్ధాలకు ఆస్కార్ ఇస్తే.. సీఎం రేవంత్‌రెడ్డికే వస్తుంది**



హైదరాబాద్: ఆర్థిక మాంద్యంతో ఆదాయం తగ్గిందని ప్రభుత్వం చెబుతోందని.. కానీ ఇది పాలకుల బుద్ధి మాంద్యమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సభ్యుడు టి.హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. "ఇచ్చిన హామీలను అమలు చేసే దిక్కులేదు, వాటికి సరిపడా ఆదాయం లేదని ప్రభుత్వమే చెప్తోంది. ఆదాయం ఎందుకు లేదంటే ఆర్థిక మాంద్యం అంటోంది. కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఏపీ సహా దేశంలో ఎక్కడా కనిపించని ఆర్థిక మాంద్యం తెలంగాణలోనే ఎందుకు ఉంటుంది? ఇది ఆర్థిక మాంద్యం కాదు.. పాలకుల బుద్ధిమాంద్యం. అంతా తనకే తెలుసు అనుకునే సీఎం అజ్ఞానం, అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర ఆదాయం దిగజారింది. ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఆర్థిక మాంద్యం మాటెత్తుకున్నారు.."అని పేర్కొన్నారు. బడ్జెట్‌పై చర్చలో భాగంగా శుక్రవారం ఆయన బీఆర్ఎస్ పక్షాన శాసనసభలో సుదీర్ఘంగా మాట్లాడారు. వివరాలు హరీశ్‌రావు మాటల్లోనే...

**ఇది దిగజారుడు రాజకీయం**

రాష్ట్ర ఆదాయం తగ్గిపోవటంతో భూములను తెగనమ్మి నిధులు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో కొన్ని భూములమ్మితేనే గగ్గోలు పెట్టిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు రూ.50 వేల కోట్లు లక్ష్యంగా ప్రభుత్వ భూములు అమ్మేస్తున్నారు. ఇది దిగజారుడు రాజకీయం కాదా? పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే రైజింగ్ తెలంగాణ అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆరు గ్యారంటీలకు దిక్కు లేదు గానీ, అందాల పోటీలు నిర్వహిస్తారట.

**రాష్ట్రంలో అన్ని వ్యవస్థల విధ్వంసం..**

రాష్ట్రంలో వ్యవసాయ విధ్వంసం వల్ల రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. హైడ్రా విధ్వంసం వల్ల పేద, మధ్య తరగతి జనం గుండె ఆగి చనిపోతున్నారు. రియల్ ఎస్టేట్ కుప్పకూలి రియల్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సరైన తిండి లేక హాస్టళ్లలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. మా హయాంలో గురుకులాల సంఖ్యను 289 నుంచి 1,020కి పెంచి బలోపేతం చేస్తే.. ఇప్పుడు వాటి లో విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే దుస్థితికి తెచ్చారు. దీనితో క్రమంగా విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది.

**అన్ని వర్గాలను మోసం చేశారు**

గతేడాది రూ.2,91,159 కోట్లుగా గొప్పగా చెప్పుకున్న బడ్జెట్ వాస్తవిక బడ్జెట్ కాదని నేను అప్పుడే చెప్పాను. రివైజ్డ్ బడ్జెట్ అంకెల్లో రూ.27 వేల కోట్లు తక్కువ చేసి చూపటం ద్వారా అదే నిజమని తేలింది. ఎన్నికలకు ముందు నో ఎల్ఆర్ఎస్, నో బీఆర్ఎస్ అన్నారు. ఇప్పుడు పేదల రక్తమాంసాలు పిండి

(మిగతా 2వ పేజీలో)





# నిబంధనలును బేకతార్ చేస్తున్నా..

# వి సి, మరియు రిజిస్టర్?

**వై ఎస్ ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీలో**

**ఎం ఎల్ సి ఎన్నికల కోడ్ ను ఉల్లంగిస్తు నియామకాలు...!!**

**నిబంధనల ఉల్లాంఘనలపై పనితీరుపై పదే పదే మీడియాలో వస్తున్నా.. తీరు మార్చుకొని వి సి మరియు రిజిస్ట్రార్...!!**

**ప్రభుత్వ నిబంధనల పట్ల లెక్కలేనితనం పై అనేక విమర్శలు...!!**


**మూడు నెలలుగా జీతాలు అందుకోని సెక్యూరిటీ గార్డ్స్...!!**

**వై ఎస్ ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ ఇంచార్జి వి సి మరియు ఇంచార్జి రిజిస్ట్రార్ పనితీరు పైన ఇప్పటికే అనేక విమర్శలు, అవినీతి ఆరోపణలు, దిన పత్రికల్లో రావడం జరిగింది.. అయిన తీరు మార్చుకొని వి సి మరియు రిజిస్ట్రార్?**

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 21 జనసముద్రం న్యూస్**

వివరాల్లోకి వెళితే రాష్ట్రంలో 2024,నవంబర్ 11 వ తేదీనుండి డిసెంబర్ 15 వ తేదీ వరకు ఎం ఎల్ సి ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ ఏమాత్రం ఖాతారు చెయ్యకుండా ఎన్నికల నిబంధనలకు పూర్తి విరుద్ధంగా కొత్తగా కాంట్రాక్టు పద్ధతిలో

(మిగతా 2వ పేజీలో)



# న్యాయమూర్తి ఇంట్లో నోట్ల కట్టలు

**ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో నగదు లభ్యం**

**అది లెక్కల్లో చూపని అక్రమ సొమ్మేనని అంటున్న అధికారులు**

**జడ్జి తీరుపై తీవ్రంగా స్పందించిన సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా**

**అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు**

**అంతర్గత విచారణ ప్రారంభించిన కొలీజియం**

**అవినీతికి పాల్పడినట్లు తేలితే శాశ్వతంగా వేటు పడే అవకాశం**

**ఈ నెల 14న సొమ్ము దొరికితే 20 దాకా విధులకు హాజరైన యశ్వంత్ వర్మ**

**దాదాపు వారం రోజులపాటు గోప్యంగా ఉంచిన అధికారులు**



న్యూఢిల్లీ: ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు లభ్యం కావడం సంచలనాత్మకంగా మారింది. ఇదంతా లెక్కల్లో చూపని అక్రమ నగదేనని అధికారులు చెబుతున్నారు. సాక్షాత్తూ న్యాయమూర్తి ఇంట్లో భారీగా సొమ్ము లభించడం రాజకీయంగా పెనుదుమారం సృష్టిస్తోంది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా తీవ్రంగా స్పందించారు. యశ్వంత్ వర్మపై బదిలీ వేటు వేయాలని సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. అవినీతికి పాల్పడి అక్రమంగా నగదు కూడబెట్టినట్లు విచారణలో తేలితే యశ్వంత్ వర్మను పదవి నుంచి తొలగించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అంటున్నారు. అయితే, ఆయన ఇంట్లో ఎంత నగదు దొరికిందనే సంగతి అధికారులు ఇంకా బయటపెట్టలేదు. ఈ నెల 14వ తేదీన

(మిగతా 2వ పేజీలో)



# తక్కువ వడ్డీకే రుణాలివ్వండి

**నాబార్డు చైర్మన్‌తో సీఎం రేవంత్ భేటీ**



# హిందీ ఏ భాషకూ పోటీ కాదు.. రాజకీయంగా లబ్ధి పొందేందుకే భాషా వివాదం: అమిత్ షా

**భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా విభజన వచ్చిందన్న అమిత్ షా**

**ఇకపై ఎంత మాత్రం అలా జరగనివ్వబోమన్న అమిత్ షా**

**తమిళనాడులో బీజేపీ అధికారంలోకి వస్తే తమిళంలో మెడికల్, ఇంజినీరింగ్ విద్య అందిస్తామని హామీ**

# ఆ వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నా: సీఎం చంద్రబాబు

**నేడు నారా దేవాన్ష్ పుట్టినరోజు**

**తిరుమల శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు కుటుంబం**

**అన్న ప్రసాద కేంద్రంలో ప్రసాదాల వితరణ**

**24 క్లైమోర్స్ పేలినా బతికున్నానంటే వేంకటేశ్వరస్వామి భిక్షతోనేనన్న ముఖ్యమంత్రి**



సీఎం చంద్రబాబు నాయుడు తన మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం వేంకటేశ్వరస్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు వెంగమాంబ అన్నవితరణ కేంద్రంలో అన్నప్రసాదం స్వయంగా వడ్డించారు. అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. "రాష్ట్రంలో ఇప్పటికీ చాలా గ్రామాల్లో వేంకటేశ్వరస్వామి దేవాలయాలు లేవు. ఆయా గ్రామాల్లో వెంకన్న ఆలయాల నిర్మాణాల కోసం నిధులు సేకరించేందుకు ట్రస్టు ఏర్పాటు చేస్తాం. నాడు ఎన్టీఆర్ అన్నదానం, నేను ప్రాణదానం కార్యక్రమాలు ప్రవేశపెట్టాం. మూడవ కార్యక్రమంగా ఆలయాల

(మిగతా 2వ పేజీలో)

# బడ్జెట్‌పై మాటల యుద్ధం



ఎల్‌ఆర్ఎస్ వసూలుకు సిద్ధమయ్యారు. ఫార్మాసిటీకి మేం భూములు సేకరిస్తుంటే తప్పుపట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆ భూములను తిరిగి రైతులకు ఇస్తామని చెప్పి.. ఇప్పుడేమో ఫ్యూచర్ సిటీ పేరుతో అదనంగా మరో 14 వేల ఎకరాలు లాక్కుంటున్నారు. గత బడ్జెట్ ప్రసంగంలో రైతులతోపాటు కౌలు రైతులకు కూడా రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పి.. ఇప్పుడు కౌలు రైతుల ప్రస్తావనే లేదు.

**సభకు క్షమాపణ చెప్పండి..**

గత బడ్జెజ్‌లో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు అని చెప్పి ఈ 16 నెలల్లో నాలుగు ఇళ్లు కూడా నిర్మించలేదు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎస్సీ, ఎస్టీలకు రూ.లక్ష అదనంగా ఇస్తామని.. ఇప్పుడు ఆ మాటే ఎత్తలేదు. ఇది దళిత, గిరిజనులను మోసం చేయడం కాదా. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ కేలండర్ అమలుచేస్తామని చెప్పి జాబ్‌లెస్ కేలండర్‌గా మార్చారు. దాని సంగతేమిటని నిరుద్యోగులు ప్రశ్నిస్తే అశోక్‌నగర్‌లో వారి వీపులు పగలగొడుతున్నారు. తుదిదశలో ఉన్న ఆరు సాగునీటి ప్రాజెక్టులని బడ్జెట్‌లో ప్రస్తావించారు కదా.. ఆ ప్రాజెక్టుల పేర్లేమిటో చెప్పండి. లేదా సభను తప్పుదోవ పట్టించినందుకు క్షమాపణ చెప్పండి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి న మొదటి సంవత్సరంలో 1,913 ప్రభుత్వ పాఠశాలలు మూసేశారు. ఎన్నికల ముందు 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ అని ప్రకటనలు చేసి.. ఇప్పుడు మేమిచ్చి న నోటిఫికేషన్‌కు 5 వేల పోస్టులు మాత్రమే పెంచి దగా డీఎస్సీ చేశారు.

**ఉద్యోగాలపై తప్పుడు లెక్కలు..**

కేసీఆర్ ముల్కీ రూల్స్ నుంచి 610 జీవో కోసం పోరాడి స్థానికులకే ఉద్యోగాలు దక్కేలా చేసి.. తొమ్మిదిన్నరేళ్లలో 1.62 లక్షల ఉద్యోగాలిచ్చారు. మా హయాంలో ఇచ్చి న నోటిఫికేషన్లకు సంబంధించిన నియామక పత్రాలు పంచటం తప్ప కొత్త ఉ ద్యోగాల కల్పన ఏది? కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్న 57 వేల ఉద్యోగాల్లో 50 వేలు మా హయాంలోనివే. ఈ ప్రభుత్వం ఆరు వేలు కూడా భర్తీ చేయలేదు. రాహుల్ గాంధీ దేశమంతా తిరుగుతూ మొహబ్బత్ కా దుకాణ్ (ప్రేమ దుకాణం) అంటుంటే.. రేవంత్ మాత్రం నఫ్రత్ కా మాకాన్ (విద్వేషాల ఇల్లు) అంటున్నారు..”అని హరీశ్‌రావు మండిపడ్డారు.

**వాటిని వడ్డీలేని రుణాలుగా పరిగణిస్తారా?**

“ఐదేళ్లలో వడ్డీ లేని రుణాల కింద రూ.లక్ష కోట్లు అందజేస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఉంటే ఆ ఉత్తర్వులు సభ ముందుంచాలి. లేని పక్షంలో సభను తప్పుదోవ పట్టించినందుకు సభకు క్షమాపణ చెప్పాలి. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. మహిళా సంఘాలకు ఏటా రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల రుణాలు ఇప్పిస్తామంటున్నారు. వాటిని వడ్డీ లేని రుణాలుగా పరిగణిస్తారా చెప్పాలి?”

**పాలనా వైఫల్యాలతో దెబ్బతిన్న పురోగతి**

“జీఎస్టీ వృద్ధిరేటులో తగ్గుదల, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఆదాయం తగ్గడం, వాహనాల అమ్మకాల్లో తగ్గుదల.. ఇలా రాష్ట్ర ఆదాయం తగ్గింది. కేసీఆర్ హయాంలో దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాలా, దివాలా అని దిక్కుమాలిన ప్రచారం చేయడం వల్ల పెట్టుబడులు తగ్గాయి. ఫార్మా సిటీ రద్దు, ఎయిర్ పోర్టుకు మెట్రో రద్దు, హైడ్రా పేరిట సాగించిన విధ్వంస కాండ, మూసీ ప్రక్షాళన పేరిట, బఫర్ జోన్ల పేరిట చేసిన హంగామా, ఆర్‌ఆర్ టాక్స్‌లు, సంక్షేమ పథకాల అమలు సరిగా లేక గ్రామాలకు ద్రవ్య ప్రవాహం తగ్గడం, ఉద్యోగులకు పీఆర్సీ, డీఏలు చెల్లించకపోవడం, రియల్ ఎస్టేట్ కుప్పకూలడం.. ఇలాంటి కారణాల వల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గి, వృద్ధి రేటు మందగించింది. పరిస్థితి ఇలా ఉంటే, బడ్జెట్‌లో మాత్రం ఘనమైన అంకెలు చూపి ప్రజలను మోసం చేస్తున్నారు.

# నిబంధనలును బేకతార్ చేస్తున్నా.. వి సి, మరియు రిజిస్టర్?

నలుగురు ఐ టి ప్రొఫెసనల్ ఉద్యోగులను నియమించారు. కేవలం ఒక అసిస్టెంట్ రిజిస్ట్రార్ కుమారుడిని నియమిం చడని ఈ నియామకం జరిపినట్లు తెలుస్తుంది. తండ్రి అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా చేస్తున్న టీచింగ్ విభాగం నుండే ఈ నియామకాలు జరిగాయి. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ కోడ్ ను ఉల్లంగించి నియామకాలు చేపట్టాల్సిన అవసరం ఏముందని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ఆ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నకిలీ ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ తో ఉద్యోగంలో చేరినట్లు పత్రికల్లో రావడం జరిగింది. నకిలీ ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ లతో ఉద్యోగంలో చేరిన ఆ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కు అంత ప్రాముఖ్యత ఏంటీ? పత్రికల్లో వచ్చినా వి సి మరియు రిజిస్ట్రార్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఆ వ్యక్తికే కీలకమైన మూడు అసిస్టెంట్ రిజిస్ట్రార్ పదవులు కట్టబెట్టడంలో మతాలబు ఏంటీ? రిక్రూట్మెంట్ సెల్ అంటూ లేని పదవి సృష్టించి మరీ ఆ పదవి అంటగట్టడానికి అసలు ఉద్దేశం ఏంటీ? 2022 లో జరిగిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల్లో భారీ అవినీతి జరిగినట్లు ఇప్పటికే అనేక ఫిర్యాదులు ప్రభుత్వానికి చేరాయి ఈ నియామకాల సమయంలో ప్రస్తుత వి సి రిజిస్ట్రార్ ఉండగా ప్రస్తుత అసిస్టెంట్ రిజిస్ట్రార్ (టీచింగ్ ఎష్టబ్లిష్మెంట్) గానే ఉన్నాడు. అయితే కొత్తగా నియమితులైన అసిస్టెంట్ ప్రొఫెసర్లకు నియామక ఉత్తర్వులు పోస్ట్ ద్వారా వారి చిరునామకు మరియు సంబంధిత కార్యాలయాలకు రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపాల్సింది ఉండగా ఇప్పటికీ పంపలేదు అంతేగాక అనేకమందికి తన వాట్సాప్ ద్వారా పంపించాడు అనే

సమాచారం ఉంది. అయితే రిజిస్టర్ పోస్ట్ ద్వారా నియమితులైన వారికి మరియు సంబంధిత కార్యాలయాలకు ఎందుకు పంపలేదు? వ్యక్తిగత వాట్సాప్ నుండి నియమితి ఉత్తర్వులు ఎందుకు పంపించాడు? వాట్సాప్ ద్వారా పంపించడంలో అసలు మతలబు ఏంటీ? ఏదిఏమైనా సదరు అసిస్టెంట్ రిజిస్ట్రార్ నియామకంతో పాటు పనితీరు కూడా ప్రశ్నర్తకంగా ఉందనే చెప్పాలి... కాంట్రాక్టు ఐ టి ప్రొఫెషనల్ ఉద్యోగ నోటిఫికేషన్ ప్రకారం నెలకు 40,000/- జీతంగా నిర్ణయించారు. అయితే ఉత్తర్వులకు విరుద్ధంగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ కుమారుకి నెలకు 54,000/- చెల్లిస్తూ బిల్లులు ట్రేజరికి పంపించారు.చ వాస్తవానికి కాంట్రాక్టు టీచింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచుతూ బోర్డు తీసుకున్న నిర్ణయాలు ఐ టి ప్రొఫెషనల్ కు వర్తించదు దానికి సంబంధించి యూనివర్సిటీ ఇచ్చిన ఉత్తరవులలో కేవలల టీచింగ్ అసోసియేట్స్, ఫిసికల్ డైరెక్టర్ మరియు గంటల లెక్కన చేసే టీచర్స్ కు మాత్రమే అది వర్తిస్తుందని స్పష్టంగా పేర్కొనడం జరిగింది అయితే యూనివర్సిటీ ఇచ్చిన ఉత్తర్వులు యూనివర్సిటీ అధికారులకే అర్థం కాకపోవడం విచిత్రమే!.. “అంతేగాక ఆ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కుమారుడిని అందరికీ భిన్నంగా విధులు అప్పగించారు”!!... కళాశాలల్లో నియమితులైన వారికి బోధనా విధులు కేటాయించిగా ఒకరికి మాత్రం బోధనా విధులు లేకుండా ప్రధాన పరిపాలనా భావనంలో విధులు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన పరిపాలనా భావనంలో ఐ టి ప్రొఫెషనల్ కి ఎలాంటి పని ఉండదని కేవలం కరోనా సమయంలో అనారోగ్యం భారినపడి ఆరోగ్యం సరిలేని కారణంగా తండ్రీకి తోడుగా రోజు కార్యాలయానికి వచ్చి సాయంత్రం తండ్రీతోపాటు ఇంటికి వెళ్ళేవాడని కానీ ఇప్పుడు.. “ఐ టి ప్రొఫెషనల్ అనే ఉద్యోగం కట్టబెట్టి తండ్రి ఉంటున్న కార్యాలయంలోనే నియమించారనే విమర్శలు వస్తున్నాయి”... అంతేగాక ఈ నియామకానికి ప్రభుత్వం నుండి గానీ ప్రభుత్వ ఆర్థిక శాఖ నుండి గానీ ఎలాంటి అనుమతిలేదు. ఇప్పటికే ఆర్థిక శాఖ అనుమతి లేకుండా వచ్చే బిల్లులు అనుమతించవద్దని ట్రేజరీకి మరియు అన్ని ప్రభుత్వ ఆర్థిక శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. ఈ తప్పుడు బిల్లు అనుమతించే విషయమై తాడేపల్లిగూడెం ఎస్టివో కు ఫోన్ చెయ్యగా కేవలం బిల్లుకు సరిపడ డబ్బులు యూనివర్సిటీ ఖాతాలో ఉన్నాయా లేదా అని చూసుకునే వరకే తన విధి అని చెప్పడం ఆశ్చర్యంగా ఉంది...!! తప్పుడు బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన భాధ్యత ఎస్టివోకు లేదా...?? ఆర్థిక శాఖ అనుమతి అవసరం లేదా..?? లేదన్నప్పుడు ఆర్థిక శాఖ అనుమతి లేదని, ప్రభుత్వపరమైన మంజూరు లేదని, ఆప్కాస్ లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్ ల మరియు ఇంకొందరి జీతాలు రెండు నెలలుగా ఎందుకు చెల్లించలేదు...?? అనుమతించలేదు...?? చిన్న చిన్న ఉద్యోగులు నెలైతే వచ్చే కొద్దిపాటి జీతంతో బ్రతికే వారికి యూనివర్సిటీ లో మూడు నెలలుగా జీతాలు లేక ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేక ఇబ్బందులు పడుతున్నారు...!! అక్రమ పద్ధతిలో వాళ్ళను నియమించిన అప్పటి రిజిస్ట్రార్ ప్రస్తుత ఇంచార్జి వైస్ ఛాన్సలర్ పైన చర్యలు ఉండవా..?? శిక్ష తప్పు చేసిన వాళ్ళకా లేకా ఉద్యోగాల్లో నియమిస్తే వచ్చి ఉద్యోగం చేసిన వాళ్ళకా..?? ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# న్యాయమూర్తి ఇంట్లో నోట్ల కట్టలు

నగదు లభించగా, ఈ నెల 20దాకా ఆయన న్యాయమూర్తిగా విధులు నిర్వర్తించడం గమనార్హం. వారం రోజులదాకా విషయం బయటకు రాలేదు.

**అగ్నిప్రమాదంతో బయటపడ్డ నగదు**

ఢిల్లీ తుగ్లక్ రోడ్డులోని అధికారిక నివాసంలో జస్టిస్ యశ్వంత్ వర్మ తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నారు. ఈ నెల 14వ తేదీన రాత్రి సమయంలో ఆ ఇంట్లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రాత్రి 11.30 గంటల సమయంలో యశ్వంత్ వర్మ కుటుంబ సభ్యులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఢిల్లీ ఫైర్ సర్వీసు సిబ్బందితోపాటు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మంటలను అర్పివేశారు. ఆ సమయంలో యశ్వంత్ వర్మ ఇంట్లో లేరు. మంటలను ఆర్పిన తర్వాత గదులను తనిఖీ చేస్తుండగా, ఓ గదిలో భారీగా నోట్లకట్టలు ఉన్నట్లు గుర్తించి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని ఢిల్లీ హోంశాఖకు తెలియజేశారు. నగదు వివరాలను తెలియజేస్తూ ఒక రిపోర్టు అందజేశారు. హోంశాఖ ఈ రిపోర్టును సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నాకు సమర్పించింది. ఢిల్లీ హైకోర్టు జడ్జి ఇంట్లో అక్రమ నగదు లభించడాన్ని జస్టిస్ సంజీవ్ ఖన్నా తీవ్రంగా పరిగణించారు. ఆయన నేతృత్వంలో సుప్రీంకోర్టు కొలీజియం గురువారం సమావేశమైంది. యశ్వంత్ వర్మను ఢిల్లీ హైకోర్టు నుంచి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని కేంద్రానికి సిఫార్సు చేసింది. వాస్తవానికి యశ్వంత్ వర్మ 2021లో అలహాబాద్ హైకోర్టు నుంచే బదిలీపై ఢిల్లీ హైకోర్టుకు వచ్చారు. తాజా వివాదం నేపథ్యంలో యశ్వంత్ వర్మ శుక్రవారం విధులకు హాజరు కాలేదు. ఆయనపై సుప్రీంకోర్టు కొలీజియం అంతర్గత విచారణ ప్రారంభించినట్లు తెలిసింది. కేవలం బదిలీతో సరిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కొలీజియంలోని కొందరు సభ్యులు సూచించినట్లు సమాచారం. యశ్వంత్ వర్మ వ్యవహార శైలిపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ నుంచి కొలీజియం వివరణ కోరింది. తాజా వివాదంపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సైతం విచారణ ప్రారంభించారు. యశ్వంత్ వర్మ విషయంలో తప్పుడు వార్తలు, పుకార్లు ప్రచారంలోకి వస్తున్నా యని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆయనను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తూ స్వతంత్రంగా నిర్ణయం తీసుకున్నామని, విచారణతో దీనికి సంబంధం లేదని స్పష్టంచేసింది. పూర్తి విచారణ తర్వాతే చర్యలు తీసుకుంటామని తెలియజేసింది.

**పదవి నుంచి తొలగించవచ్చా?**

న్యాయమూర్తులు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు తేలితే శాశ్వతంగా పదవి నుంచి తొల గించాలంటూ 1999లో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీ చేసింది. హైకోర్టు జడ్జిపై ఫిర్యాదు అందితే తొలుత ప్రధాన న్యాయమూర్తి విచారణ ప్రారంభించాలి. సదరు జడ్జి నుంచి వివరణ కోరాలి. జడ్జి ఇచ్చిన సమాధానంతో సంతృప్తి చెందకపోయినా లేక లోతైన దర్యాప్తు అవస రమని భావించినా అందుకోసం అంతర్గత కమిటీని నియమించాలి. ఆరోపణలు నిజమేనని కమిటీ దర్యాప్తులో తేలితే.. పదవికి రాజీనామా చేయాలంటూ జడ్జిని ఆదేశించాలి. శాశ్వతంగా పదవి నుంచి తొలగించడానికి అభిశంసన చర్యలు ప్రారంభించాలంటూ పార్లమెంట్‌కు సిఫార్సు చేయాలి. అభిశంసన తీర్మానాన్ని పార్లమెంట్ ఆమోదిస్తే జడ్జి పదవి ఊడినట్లే.

**ఫైర్ సిబ్బందికి నగదు దొరకలేదు: డీఎఫ్ఎస్ చీఫ్**

జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో తమ సిబ్బందికి ఎలాంటి నగదు దొరకలేదని ఢిల్లీ ఫైర్ సర్వీసెస్(డీఎఫ్ఎస్) చీఫ్ అతుల్ గార్గ్ శుక్రవారం చెప్పారు. అగ్నిప్రమాదం జరిగినట్లు ఈ నెల 14న రాత్రి 11.35 గంటలకు కంట్రోల్ రూమ్‌కు సమాచారం వచ్చిందని, తమ సిబ్బంది వెంటనే అక్కడికి వెళ్లి మంటలు ఆర్పివేశారని అన్నారు. 15 నిమిషాల్లో ఈ ప్రక్రియ ముగిసిందన్నారు. వారికి నగదేమీ దొరకలేదన్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మను బదిలీ చేయాలని కొలీజియం నిర్ణయించడం పట్ల పలువురు సీనియర్ న్యాయవాదులు విస్మయం వ్యక్తంచేశారు. తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న జడ్జిని మరో కోర్టుకు బదిలీ చేయడం ఏమిటని అడ్వొకేట్ వికాస్ సింగ్ ప్రశ్నించారు. ఆయనతో వెంటనే రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. అవినీతిపై కఠినంగా వ్యవహరించాల్సిన వృత్తిలో ఉన్న వ్యక్తి అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకోకుండా వదిలేయడం ఏమిటని అన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని పేర్కొన్నారు. సమగ్ర దర్యాప్తు జరిపి, పూర్తి నిజాలు బయటపెట్టాలని మరో అడ్వొకేట్ రాకేశ్ ద్వివేది చెప్పారు. యశ్వంత్ వర్మ తప్పు చేసినట్లు రుజువైతే చట్టప్రకారం శిక్షించాలని సూచించారు. యశ్వంత్ వర్మ వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం పూర్తి పారదర్శకంగా, నిజాయతీగా పనిచేస్తుందని ఆశిస్తున్నట్లు సీనియర్ లాయర్ ఇందిరా జైసింగ్ వెల్లడించారు. ఈ నెల 14న నోట్ల కట్టలు దొరికితే ఈ నెల 21న విషయం బయటపడడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలంటూ కొలీజియం సిఫార్సు చేయడాన్ని అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ శుక్రవారం వ్యతిరేకించింది. తమ హైకోర్టు చెత్తకుండీ కాదని తేల్చిచెప్పింది. పనికిరాని చెత్తను ఇక్కడికి తరలిస్తామంటే అంగీకరించే ప్రసక్తే లేదని హెచ్చరించింది. ఈ మేరకు బార్ అసోసియేషన్ ఒక తీర్మానం ఆమోదించింది. వివాదానికి కేంద్ర బిందువుగా మారిన జస్టిస్ యశ్వంత్ వర్మ 1969 జనవరి 6న ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో జన్మించారు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన హన్స్‌రాజ్ కాలేజీలో బీకాం(ఆనర్స్), మధ్యప్రదేశ్‌లోని రేవా యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ డిగ్రీ పూర్తిచేశారు. 1992 ఆగస్టు 8న అడ్వొకేట్‌గా న్యాయవాద వృత్తి ఆరంభించారు. అంచెల ంచెలుగా ఎదుగుతూ 2014 అక్టోబర్ 13న అలహాబాద్ హైకోర్టు అదనపు జడ్జిగా నియ మితులయ్యారు. 2016 ఫిబ్రవరి 1న అదే కోర్టులో శాశ్వత జడ్జిగా ప్రమాణం చేశారు. 2021 అక్టోబర్ 11న ఢిల్లీ హైకోర్టుకు బదిలీపై వచ్చారు. ఢిల్లీ హైకోర్టు జడ్జి ఇంట్లో అక్రమ నగదు లభ్యం కావడం నిజంగా ఆందోళనకరమైన అంశమని సీనియర్ అడ్వొకేట్, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ అన్నారు. న్యాయ వ్యవస్థలో అవినీతిని ఎంతమాత్రం సహించడానికి వీల్లేదని చెప్పారు. న్యాయ వ్యవస్థలో అవినీతి అక్రమాలు పునరావృతం కాకుండా న్యాయమూర్తుల నియామకాన్ని మరింత పారదర్శకంగా మార్చాలని అభిప్రాయపడ్డారు. జడ్జిలను చాలాచాలా జాగ్రత్తగా నియమించాలని పేర్కొన్నారు. అవినీతి అనేది మొత్తం సమాజానికే కీడు చేస్తుందని హెచ్చరించారు. దేశంలో అవినీతి తగ్గుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అవినీతి పెరిగిపోతోందని కపిల్ సిబల్ స్పష్టంచేశారు.



## తక్కువ వడ్డీకే రుణాలివ్వండి

### నాబార్డు చైర్మన్‌తో సీఎం రేవంత్ భేటీ


హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ శుక్రవారం భేటీ అయ్యారు. ఆర్ఐడీఎఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం కోరారు. మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని సీఎం కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు రేవంత్ విజ్ఞప్తి చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని కోరిన సీఎం.. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్‌లు నిధులు మార్చి 31లోగా ఉపయోగించుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువ ఉపయోగించుకోవాలని సీఎం అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామ పంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతోపాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## హిందీ ఏ భాషకూ పోటీ కాదు.. రాజకీయంగా లబ్ధి పొందేందుకే భాషా వివాదం: అమిత్ షా

**భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా విభజన వచ్చిందన్న అమిత్ షా**

**ఇకపై ఎంత మాత్రం అలా జరగనివ్వబోమన్న అమిత్ షా**

**తమిళనాడులో బీజేపీ అధికారంలోకి వస్తే తమిళంలో మెడికల్, ఇంజినీరింగ్ విద్య అందిస్తామని హామీ**



హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అది అన్ని భాషలకూ సోదర భాష అని కేంద్ర మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే కొన్ని పార్టీలు భాషా అంశాన్ని తెరపైకి తెస్తున్నాయని ఆయన ఆరోపించారు. భాష పేరిట దేశంలో ఇదివరకే చాలా విభజన జరిగిందని, ఇకపై ఎంతమాత్రం అలా జరగనివ్వబోమని ఆయన అన్నారు. రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం భాషను వివాదాస్పదం చేస్తున్నాయని మండిపడ్డారు. భాష పేరుతో వారు తమ అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలోని అన్ని భాషలూ భారత్‌కు ఒక నిధి వంటివని ఆయన అభివర్ణించారు. భాష పేరిట విభజన తీసుకువచ్చేందుకు చేసే ప్రయత్నాలు ఏవీ సఫలం కావని అమిత్ షా పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు చేసిందని ఆయన గుర్తు చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ వంటి అన్ని భాషలకూ ప్రాచుర్యం కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగైతే తాను గుజరాత్ నుండి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుండి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ఆయన ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని రెండేళ్లుగా కోరుతున్నామని, కానీ ఆ దిశగా అడుగులు పడటం లేదని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళంలో అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



## ఆ వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నా: సీఎం చంద్రబాబు

నిర్మాణాలను తలపెడుతున్నాం. మాధవ సేవ కోసమే ఆలయాల నిర్మాణానికి ట్రస్ట్ ఏర్పాటు చేస్తాం. ట్రస్ట్‌కు వచ్చే నిధులు పగడ్బందీగా ఖర్చు చేస్తాం. వేంకటేశ్వరస్వామి ఆస్తులు ఎవరు కబ్జా చేసినా వాటిని తిరిగి దేవుడికే చెందేలా చేస్తాం” అని చంద్రబాబు అన్నారు.

**వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నా...**

దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నామని చంద్రబాబు తెలిపారు. ప్రతి పుట్టిన రోజు నాడు తిరుమలలో అన్నదానం చేయడం ఆనవాయతీగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. తిరుమలలో అన్నదానాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారన్నారు. ఇప్పటికి విరాళాల ద్వారా రూ.2,200 కోట్లు కార్పస్ ఫండ్ ఏర్పాటైందని, అన్నదానం ఒక మహత్తర కార్యక్రమమని సీఎం అభివర్ణించారు. ఇది శాశ్వతంగా జరుగుతుందన్నారు. తాను ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించానని, మానవ సేవ మాధవ సేవ రెండూ ఉంటాయని ప్రాణదానం తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించి కిందకు వస్తున్న సమయంలోనే తనపై 24 క్లేమోర్‌మైన్స్ పేల్చారని తెలిపారు. అన్ని క్లేమోర్స్ పేల్చినా తాను ప్రాణాలతో ఉన్నానంటే దానికి కారణం సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి ప్రాణభిక్ష పెట్టడమేనని అన్నారు. ఎవరైనా సరే... 24 క్లేమోర్ మైన్స్ పేలితే ప్రాణాలతో తప్పించుకోలేరని, తాను కేవలం వేంకటేశ్వరస్వామి మహిమ వల్లే బతికానని చెప్పుకొచ్చారు.



# వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు

**- పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాచర్ల ఎమ్మెల్యే సతీమణి జూలకంటి శోభారాణి**

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, మార్చి 21.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల కేంద్రంలోని స్థానిక శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ళ ఉత్సవాలు శుక్రవారం కన్నుల పండుగగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి జూలకంటి శోభారాణి పాల్గొని ఆలయంలో గల స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆమెతో పాటు టీడీపీ సీనియర్ నాయకులు, జూలకంటి రాఘవరెడ్డి మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి నివాళులర్పించిన : పిన్నెల్లి

జన సముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 21. మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండలం కంభంపాడు సర్పంచ్ దేవరాయ సుబ్బారావు గారి కుమారుడు అనిల్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణించారు, గురజాల గవర్నమెంట్ హాస్పిటల్ లో వారి పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు. వారితోపాటు వైసీపీ కార్యకర్తలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు





# శ్రీశైలం మల్లికార్జున స్వామి అమ్మవారి దేవస్థానంలో మల్లమ్మ కన్నీరు టెంపుల్ వద్ద నీటి సమస్యతో బాధపడుతున్న భక్త జనం

జన సముద్ర న్యూస్ నంద్యాల జిల్లా ( శ్రీశైలం)21-3-2024

స్వామి అమ్మవారి దేవస్థానం పరిధిలో ఉన్నటువంటి మల్లమ్మ టెంపుల్ భక్తులకు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు రోజురోజుకి భక్తజనం ఉగాది ఉత్సవాలకు పెరుగుతూ ఉన్నప్పటికీ చుట్టుపక్కల ఉన్నటువంటి మరుగుదొడ్లు కొళాయిలకి నీళ్లు రాకపోవడంతో పాదయాత్రకి వచ్చేటువంటి భక్తజనానికి ఇబ్బంది కలుగుతుంది దేవస్థాన సిబ్బంది యజమాన్యం నీల సమస్యపై ఇంకా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు



# ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు ఘనస్వాగతం పలకాలి.. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజుల శ్రీనివాస్.

దామరచర్ల మండలం.మార్చి 21.(జనసముద్రం న్యూస్):ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కు ఘనంగా స్వాగతం పలకాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ నాయుడు అన్నారు,మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మరియు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మండలానికి మరియు నియోజకవర్గానికి బడుగు బలహీన వర్గాలకు ఎనలేని సేవలందించి పార్టీ నాయకులకు కార్యకర్తలను ఎల్లప్పుడూ నేనున్నానంటూ భరోసా ఇచ్చి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ ఎమ్మెల్సీగా మొదటిసారిగా శనివారం రోజున నియోజకవర్గ కేంద్రానికి విచ్చేస్తున్న సందర్భంగా వారి సన్మాన కార్యక్రమానికి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి,నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీరారెడ్డి మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని ఇట్టి కార్యక్రమానికి మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు బైక్ ర్యాలీ మరియు సన్మాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# ఆశ్రమం లో ఏ.పీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు

**అన్నసంతర్పణ ,కేక్ కటింగ్ ,వస్త్ర దానం.**

ముక్కావారి పల్లి జన సముద్రం న్యూస్ మార్చ్ 21 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి ముద్దుల మనవడు, మరియు ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు తనయుడు చిరంజీవి నారా. దేవాన్ష్, పుట్టినరోజు సందర్భంగా అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కావారి పల్లె సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం (ఆశ్రమం)నందు ప్రభుత్వ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పాణ్యం. లోకేష్ బాబు బి.ఎస్సి డిగ్రీ మెడికల్ పట్టభద్రులు విద్యావంతులు మరియు జీవనజ్యోతి ఆనంద నిలయం డైరెక్టర్ పాణ్యం లోకేష్ బాబు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ముద్దుల మనవడు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారి ముద్దుల కుమారుడు నారా. దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం నందు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా వయోవృద్ధుల, దివ్యాంగుల, బాల బాలికల, దివ్యాంగుల, చిన్నారుల మధ్యన వయోవృద్ధుల




మధ్యన విద్యార్థులు చిన్నారుల చేతుల మీదుగా కేక్ కట్ చేసి అందరికీ ఒక్కొక్కరికి చిన్నారులకు వృద్ధులకు జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి స్వయంగా తినిపించారు అనంతరం వృద్ధ మహిళలకు, వృద్ధ పురుషులకు, బాల బాలికలకు నూతన వస్త్రాలను అందజేశారు అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం



జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఆధ్వర్యంలో ఫుడ్ ఏజెన్సీ ఆర్గనైజర్ , సిద్ధమ్మ వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య చేతులు మీదుగా అందరికీ ప్రత్యేకమైన భోజనాలను వడ్డించారు ఈ కార్యక్రమంలో దాదాపు 260 మంది ఆకలి తీర్చుకొని నూతన వస్త్రాలను పొందారని జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం తెలిపారు.





# కుల వృత్తి సంఘాలతో సమావేశం

జనసముద్రం న్యూస్: బిక్కవోలు,మార్చి:21తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం: బిక్కవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు అదరణ %-% 3 పథకము యొక్క కార్యక్రమమునకు సంబంధించిన కుల వృత్తి సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా ఎంపీడీవో మీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయా వృత్తి దారులకు ఆధునిక పనిముట్లు నాణ్యతా పరంగా మంచి కంపెనీలు/ఏజేన్సిల ద్వారా అందించుటకు అయా వృత్తిదారులకు ఏ పనిముట్లు కావలయునో మరియు పంపిణి దారుల సమాచారం సేకరించుటకు సమావేశం ఏర్పాటు చేయడమైనది తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి డి.రత్న కుమార్,సినీయర్ సహాయకులు శ్రీ కె.మంగరాజు మరియు మండల సిబ్బంది పాల్గొన్నారు



# పరిస్థితిని అధ్యాయనం చేయిస్తా అని హామీ ఇచ్చిన మంత్రి సత్య కుమార్

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,మార్చి:21తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో అసాధారణ రీతిలో పెరుగుతున్న క్యాన్సర్ ,కిడ్నీ మరియు చిన్న పిల్లలకు లివర్ ఫెయిల్యూర్ కేసస్ గురించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తక్షణం ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ తో చర్చించారు.వీలైనంత త్వరగా నోడల్ టీంని పంపి పరిస్థితిని అధ్యాయనం చేయిస్తాను అని మంత్రి హామీ ఇచ్చారు వెనువెంటనే కలెక్టర్ తో మాట్లాడిన ఎమ్మెల్యే బలభద్రపురం నీటి కాలుష్యము మరియు వాయు కాలుష్యము అధ్యాయనం చేయవలసిందిగా కోరారు అనంతరం ఏ.పి.పి.సి.బి చైర్మన్ కృష్ణయ్య మాట్లాడారు.పొల్యూషన్ కంట్రోల్ అధికారులను బలభద్రపురం వెళ్ళి నివేదిక అందించ వలసిందిగా చైర్మన్ ఆదేశించారు. ఊరు సమస్యను తన సమస్యగా భావించి యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు



# జప్తు చేసిన 23 వాహనాల బహిరంగ వేలం

జనసముద్రం న్యూస్: బిక్కవోలు,మార్చి:21తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలులో ది.20-03-2025వ తేదీన (గురువారం) ఉదయం 10.00 గంటలకు బిక్కవోలు పోలీసు స్టేషన్ వద్ద అనేక కేసుల నిమిత్తం 102 సిఆర్పిసి సెక్షన్ కింద జప్తు చేసిన 23 వాహనాలను ప్రభుత్వ ఉత్తర్వులు పొందిన తరువాత బిక్కవోలు తాసిల్దార్ సమక్షంలో బహిరంగ వేలం జరిపారు. ఈ వేలంలో 43 మంది పాల్గొన్నారని మొత్తం 23 వాహనాలను ఆరుగురు వ్యక్తులు లక్షా అరవై వేల రూపాయలకు పాడుకున్నట్లు తాసిల్దార్ కృష్ణ, ఎస్సై వీ రవిచంద్ర కుమార్ తెలియజేశారు.



# మంత్రి ఎన్ ఎండీ ఫరూఖ్ కు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శ

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 21:-

రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖమాత్యులు ఎన్ ఎండీ ఫరూఖ్ సతీమణి షహనాజ్ అకాల మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఫోన్ లో మంత్రి ఎన్ ఎండీ ఫరూఖ్ ను పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె నంద్యాల జిల్లాకు చెందిన మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ నాకు రాజకీయ రంగంగా మంచి మిత్రుడు అత్యంత ఆప్తులు అయిన ఫరూఖ్ గారి సతీమణి షహనాజ్ ఈరోజు తెల్లవారు జామున హైదారాబాద్ లో అకాల మృతి అత్యంత బాధాకరం అని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఫరూఖ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సంతాపం తెలియజేసిన మాజీ మంత్రి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇవ్వాలని అల్లాను ప్రార్థిస్తున్నాను.



# నల్లమాడలో తెలుగు సంవత్సర కాలమాన పట్టికను విడుదల చేసిన విశ్వహిందూ పరిషత్ నాయకులు

నల్లమాడ,జన సముద్రం న్యూస్, మార్చి 21:-సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండలం నల్లమాడలో గల డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు స్వగృహము నందు విశ్వహిందూ పరిషత్ కాలమాన పట్టికను జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణ ఆదినారాయణ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు అన్నపూర్ణ ఆదినారాయణ,రమేష్ బజరంగ్దళ్ అధ్యక్షులు జయసింహ,నల్లమాడ వి హెచ్ పి అధ్యక్షులు డాక్టర్ నాగభూషణం నాయుడు, ఉపాధ్యక్షులు బయారెడ్డి,కార్యదర్శి ఎం రవి కుమార్, పాల అంజనమ్మ,వనం కిష్టప్ప,ఆదిలక్ష్మి,అంజనమ్మ రమణమ్మ పాల్గొన్నారు.



# ప్రతి గ్రామపంచాయతీలోనూ 3 నుంచి 5 ఫారంఫండ్స్ పనులను గ్రౌండింగ్ చేయాలి

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి21:-రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం ప్రపంచ జల దినోత్సవం,పల్లె పండుగ కార్యక్రమంపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు కె.పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించారు.స్థానిక కలెక్టరేట్ లోని కోర్ట్ హాల్ నందు వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు.ప్రతి గ్రామపంచాయతీలోనూ 3 నుంచి 5 ఫారంఫండ్స్ పనులను గ్రౌండింగ్ జరగాలన్నారు.జిల్లాలో 7760 లక్ష్యం కాగా,ఇప్పటిదాకా 1784 ఫారంఫండ్స్ మంజూరు కావడం జరిగగా,840 పూర్తి చేయడం జరిగింది.ప్రతి పంచాయతీలోనూ 3 నుంచి 5 ఫారంఫండ్స్ గ్రౌండ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.పశువుల షెడ్లు కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా నెలాఖరులోపు పూర్తి చేయాలని డ్వామా పిడిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి విజయేంద్ర ప్రసాద్,జెడ్పి డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య డిపిఓసమత,గ్రామవార్డుసచివాలయాలనోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి,అధికారులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి మున్సిపాలిటీ త్రాగునీటి సమస్యపై సీరియస్ గా స్పందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తిలో త్రాగునీటి సమస్య రాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించిన ఎమ్మెల్యే**

**భవిష్యత్తులో త్రాగునీటి ఎద్దడి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించిన ఎమ్మెల్యే.**




పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 21:-పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని పెద్ద బజారు పీర్ల సావిడి తదితర ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి పై మహిళలు రోడ్డు ఎక్కిన విషయంపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అత్యంత సీరియస్ అంశంగా పరిగణించారు.పుట్టపర్తి లో తాగునీటి సమస్య తలెత్తకుండా తక్షణం ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతమైతే శాఖాపరమైన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు.పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని నీటి ఎద్దడి ఉన్న ఆయా కాలనీలను ముందస్తుగా గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రజల సమస్యలు గాలికి వదిలేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు.ఈ విషయాలపై తన దృష్టికి లేదా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారి దృష్టికి లేదా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని చూస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు.ఇకపై పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో త్రాగునీటి సమస్య ఉన్నట్లు తిరిగి ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే వారిపై పాలనా పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సంబంధిత మున్సిపల్ అధికారులను హెచ్చరించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి పుట్టపర్తి లో త్రాగునీటి ఎద్దడి పై మీడియాలో వచ్చిన కథనంపై స్పందించి పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద,త్రాగు నీటి విభాగం అధికారులతో విజయవాడ నుంచి ఫోన్ ద్వారా ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందన్నారు.ప్రజల ప్రధాన సమస్యలైన త్రాగునీరు పారిశుద్ధ్యం వైద్యం వంటి విషయాల్లో అధికారులు బాధ్యత లేకుండా వ్యవహరిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.పుట్టపర్తి మున్సిపాలిటీలో రావినీటి ఎద్దడి లేకుండా తక్షణం నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పుట్టపర్తి మున్సిపల్ అధికారులు సంబంధిత ప్రాంతాల్లో ప్రత్యేక ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేశారు.సంబంధిత కాలనీలో కాలిపోయిన మోటార్లను వెంటనే మరమ్మతు చేసి నీటిని విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద తెలిపారు.

# ప్రాథమిక అంశాలపై నివేదికలు సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి21:-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లతో నిర్వహించనున్న కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రాధాన్య అంశాల నివేదికలను తక్షణం సమర్పించాలని కలెక్టర్టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు అన్ని విభాగాల జిల్లా అధి కారులతో సమావేశం నిర్వహించిన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన ప్రగతి,ప్రధాన సమస్యలను సీఎంకు వివరించేందుకు అవసరమైన సమా చారాన్ని సిద్ధం చేయాలన్నారు.రాబోయే మూడు నెలల్లో పంచాయతీ, మున్సి పల్,ఇరిగేషన్, డ్వామా,గ్రామీణ నీటి సరఫరా విభాగం, వ్యవసాయ,మత్స్య, గృహ,విద్య, వైద్యారోగ్య, పరిశ్రమలు ,డి ఆర్ డి ఏ,లీడ్ బ్యాంక్,వ్యవసాయ అనుబంధ రంగాలు,సంక్షేమ శాఖ,సేవా రంగాల శాఖలు తదితర శాఖల పరంగా నిర్వహించాల్సిన ముఖ్యమైన కార్యాచరణ ప్రణాళికలను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సి పి ఓ విజయ్ కుమార్,పీ డి నరసయ్య, ఏపీఎంఐపిపిడి సుదర్శన్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, ఫారెస్ట్ శాఖ చక్రపాణి,ఎల్ డి ఎం రమణ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ఈ మల్లికార్జునప్ప,పరిశ్రమల శాఖ జీఎం నాగరాజు,టూరిజం ప్రతాప్ రెడ్డి,పశు సంవర్ధక శాఖ జెడి శుభదాస్,ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే... ఉక్కు పాదంతో అణిచివేయండి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.21.

గుడివాడ నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణపై.... టౌన్,రూరల్ సిఐలతో సమావేశమైన ఎమ్మెల్యే గత ప్రభుత్వం మాదిరి అరాచక శక్తులను ఉపేక్షించవద్దు.... చట్ట ప్రకారం వ్యవహరిస్తూ నియంత్రించండి:ఎమ్మెల్యే రాము గుడివాడ నియోజకవర్గ ప్రజల శాంత్రి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పోలీస్ అధికారులకు సూచించారు. గుడివాడ పట్టణం రాజేందర్ నగర్లోని తన స్వగృహంలో నియోజకవర్గ పరిధిలోని రూరల్, వన్ టౌన్, టూ టౌన్ సిఐలైన సోమేశ్వరరావు,శ్రీనివాస్, నాగరాజులతో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా గంజాయి నియంత్రణ, క్రికెట్ బెట్టింగ్స్, తదితర అంశాలపై మాట్లాడిన ఎమ్మెల్యే రాముకు.... శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సిఐలు వివరించారు.రౌడీ షీటర్ల కదలికపై నిఘా ఉంచామని, గంజాయి, క్రికెట్ బెట్టింగులను అరికట్టేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని టౌన్ సిఐలు తెలిపారు. టిడ్కో కాలనీలో అసాంఘిక శక్తులు ప్రబలకుండా ప్రత్యేక పోలీస్ టీం ఏర్పాటు చేశామని రూరల్ సోమేశ్వరరావు చెప్పారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే అరాచక శక్తులు ఎంతటి వారైనా కచ్చితంగా అణిచివేయాలని అధికారులతో ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రధానంగా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిని, అరాచక కార్యాలపాలకు పాల్పడే వారిని గత ప్రభుత్వ మాదిరి ఉపేక్షించవద్దని... అసాంఘిక శక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. ముఖ్యంగా గంజాయి, క్రికెట్ బెట్టింగ్ల భారిన పడి యువత నష్టపోకుండా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.టీడ్కో మరియు సమీపంలోని ఎన్టీఆర్ కాలనీలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే రాము సూచించారు.ప్రజలకు జవాబుదారులుగా ఉంటూ మనమందరం పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు.



## వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకూడదు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చి.21.

మున్సిపల్ అధికారులతో రివ్యూ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే...శివారు ప్రాంతాలకు సైతం త్రాగునీరు అందించాలి....ప్రస్తుత వేసవి సీజన్లో గుడివాడ ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకూడదని... ఆ దిశగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణం రాజేంద్రనగర్ లోని తన స్వగృహంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాస్, మున్సిపల్ ఇంజనీర్ ఏ ఎస్ ఎన్ ప్రసాద్, ఎమ్మెల్యే రాము పలు అంశాలపై మాట్లాడారు. త్రాగునీరు, శానిటేషన్ పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు శివారు ప్రాంతాలకు సైతం త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకూడదని రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే రాము అన్నారు.

## విధి నిర్వహణలో గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి



లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ మార్చి 21

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తు ముకుంద అనే కానిస్టేబుల్ కు గుండెపోటు రావడం తో హుటాహుటిన లక్కిరెడ్డిపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకువెళ్లగా డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు అని చూసుకొని లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ రవీంద్రబాబు తెలియజేశారు



## నేడు మున్సిపల్ ఆఫీస్ లో జరుగనున్న 2025-26 బడ్జెట్ సమావేశం

మాచర్ల, మార్చి 21, జనసముద్రంన్యూస్.

మాచర్ల పురపాలక సంఘం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబందించిన బడ్జెట్ సమావేశము నేడు అనగా శనివారం ది.22-03-2025 న ఉదయం గం?11:00 లకు పురపాలక సంఘం లో నిర్వహించబడును. సదరు సమావేశము గౌరవ చైర్ పర్సన్, మాచర్ల పురపాలక సంఘం వారి అధ్యక్షతన జరుగును మరియు సమావేశమునకు గౌరవ మాచర్ల శాసనసభ సభ్యుల వారు హాజరవుతారని తెలిపారు.



## వేట కొడవళ్లతో దాడి వ్యక్తి గాయాలు

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చ్ 21

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలంలోని పందిల్లపల్లె గ్రామము జే.వడ్డేపల్లి కు చెందిన వెంకటరమణ అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన మరికొందరు వేటకోడవల్ల తో దాడి చేసి గాయపరిచినట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు వెంకటరమణను హుటా హ్యూటిన లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వాసుపత్రికి 108 ద్వారా తీసుకురాగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కొరకు కడప రిమ్స్కు తరలించనున్నట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## వెల్దుర్తి మండలం లో ఏర్పాటు చేసిన రవితేజ మల్టీ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు

జనసముద్రంన్యూస్, మార్చి 21, వెల్దుర్తి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తిలో శుక్రవారం మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ళ సందర్భంగా మాచర్ల రవితేజ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి హాస్పిటల్ యాజమాన్యం పరీక్షలు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపు కి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.



## మాజీ మంత్రి,ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ ని కలిసిన మాజీ ఎమ్మెల్యేలు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.21)జనసముద్రం న్యూస్ భువనగిరి:-బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ సన్నాహక సమావేశాలు,కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత,తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి (భువనగిరి ),గ్యాదరి కిషోర్ కుమార్ (తుంగతుర్తి ),గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి (ఆలేరు ) శుక్రవారం ఎర్రవెల్లిలోని వారి నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా పార్టీ రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణ,వరంగల్ బహిరంగ సభ తదితర అంశాలపై పార్టీ అధినేత నాలుగు నియోజక వర్గాల నాయకులకు దిశా నిర్దేశం చేశారు.త్వరలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మిగతా ఎనిమిది నియోజకవర్గాల ముఖ్యనాయకులతో సమావేశం ఉంటుందని పార్టీ అధినేత కేసీఆర్ తెలిపారు.



## జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ అదనపు యూనిట్ శంకుస్థాపన పనులు పూర్తి చేయాలి.

**జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ జైపూర్ మార్చి 21: జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (1200)పన్నెండు వందల మెగావాట్లకు అదనంగా 800 మెగావాట్ల నూతన ప్లాంట్ ను(9 వేల 5 00) కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయుటకు నిర్ణయం తీసుకున్నందున త్వరలో రాష్ట్ర ప్రముఖులచే ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని శనివారం రోజున అన్ని శాఖల అధికారులతో జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ నందు సమీక్ష సమావేశం నిర్వహించారు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ 800 మెగావట్ల ప్లాంట్ కు సంబంధించిన శిలాఫలకం, హెలిప్యాడ్, బహిరంగ సభ ఏర్పాటు చేసే స్థలం,ను త్వరగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు, సమీక్ష సమావేశంలో మంచిర్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సభావాత్ మోతిలాల్, మంచిర్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి గూడూరి శ్రీనివాసరావు, పవర్ ప్లాంట్ జిఎం కే శ్రీనివాసుల, ఎస్ ఓ టు ఈ డి కె ప్రభాకర్ రావు, ( డీజీఎం) పర్సనల్ ఆజ్మీర తుకారం , ఏజీఎం (సివిల్) కె ఎస్ ఎన్ ప్రసాద్, తహసిల్దార్ వనజ రెడ్డి, జైపూర్ ఎంపీ ఓ శ్రీపతి బాపురావు.జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, జైపూర్ ఎస్సై శ్రీధర్ పాల్గొన్నారు

# గుడివాడ అభివృద్ధికి అందరం కలిసి నడుద్దాం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**రూరల్ మండలం చౌటపల్లిలో ప్రజా వేదిక నిర్వహించిన ఎమ్మెల్యే...**

**ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించేందుకే... ప్రజా వేదిక నిర్వహిస్తున్నాం: ఎమ్మెల్యే రాము**

**పాలనా దక్షుడు సీఎం చంద్రబాబు కృషి ఫలితంగానే... రాష్ట్రం అభివృద్ధి పదం వైపు వెళుతుంది:ఎమ్మెల్యే రాము**

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.21. గుడివాడ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజలందరూ పాలు పంచుకోవాలని.... గ్రామాల అభివృద్ధికి అందరం కలిసి నడుద్దామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. గుడివాడ రూరల్ మండలం చౌటపల్లి గ్రామంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, కూటమి నేతలతో కలిసి ప్రజల నుండి వినతులను ఆయన స్వీకరించారు. ప్రజా వేదికలో వచ్చిన వినతులను పరిశీలించిన ఎమ్మెల్యే రాము.. ..అధికారులతో మాట్లాడి పలు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వినతులు అందించేందుకు వచ్చిన గ్రామస్తులతో ఎమ్మెల్యే రాము ఆప్యాయంగా మాట్లాడారు. ప్రజా వేదిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... నియోజకవర్గ వ్యాప్తంగా కలియతిరిగిన



తనకు ప్రజల సమస్యలపై అవగాహన ఉందన్నారు.ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో దశాబ్దాలుగా ఉన్న త్రాగునీటి, రోడ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, ఆ దిశగా ముందుకు వెళుతూ ఇప్పటికే అనేక గ్రామాల్లో సమస్యలు పరిష్కరించినట్లు ఆయన తెలియచేశారుసమస్యలను తెలి పేందుకు ప్రజలు ముందుకు రావాలని... అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని ఎమ్మెల్యే రాము పిలుపు నిచ్చారు. అందరూ కలిసి ముందుకు సాగితేనే గత ప్రభుత్వం చేసిన నష్టాల నుంచి బయటపడ తామ న్నారు .ప్రజల సమస్యలను తెలుసుకు నేందుకు తాను నిరంతరం అందుబాటులో ఉంటానని... అసెంబ్లీ సమావేశాలు ,ప్రభుత్వ కార్యక్రమాలు, లేదా అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం తాను అందుబాటులో లేకపోయినా ప్రజా వేదిక కార్యాలయంలో ప్రజలు తమ సమస్యలను తెలియచేయవచ్చనీ ఎమ్మెల్యే



రాము అన్నారు. గత ప్రభుత్వం చేసిన అస్తవ్యస్త పాలనతో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ దారుణంగా ఉందని ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. పాలన దక్షుడు అయిన సీఎం చంద్రబాబు కృషి ఫలితంగానే తిరిగి రాష్ట్రం అభివృద్ధి పథంలోకి వెళుతుందని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ప్రజా వేదిక కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, గ్రామ సర్పంచ్ వెలగలేటి రమ్య,ఎండిఓ విష్ణుప్రసాద్, టిడిపి నాయకులు అట్లూరి రమణ ప్రసాద్, వర్రే నాగరాజు, రాజేష్ , వీర రాజు, బండారు సాయి బాబు, గుమ్మడి రాజు, సూరపనేని నగేష్, వెంకటేశ్వర రావు, పూర్ణచంద్రరావు, యలవర్తి దేశాయ్, అట్లూరి సత్యం బాబు..ఆర్ ఐ నాగబాబు, పంచాయతీరాజ్ ఏ ఈ సూరి బాబు, ఆర్డబ్ల్యూఎస్ కిస్మత్ రాణి, అగ్రికల్చర్ ఏవో అనంత లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి . హరికృష్ణ,దేవి చరణ్, విఆర్ఓ శ్రీనివాసరావు,సచివాలయంసిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# చింతలపూడిలో నాటు సారాయి సావరాలపై దాడులు

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి21 ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారం , నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో గల టి .నరసాపురం మండలం బందంచర్ల, గ్రామం సచివాలయం కార్యాలయం లో నాటు సారాయి వల్ల జరిగే అనర్ధాలు గురించి విశ్లేశంగా, ఎమ్మార్వో,పంచాయతీ సెక్రటరీ , సర్పంచ్, వీఆర్వో, గ్రామ మహిళా పోలిస్, వి.ఆర్.ఓ తో గ్రామ సభ నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించి , నాటు సారాయి తయారీ , కలిగి ఉండుట , విక్రయించుట, రవాణా చేయుట, డ్రగ్స్, గాంజా మొదలగు మాదగద్రవ్యాలు అన్నియు నేరములు అని తెలుపుతూ , అటు వంటి నేరములు చేయువారు ఎవరైనా తమ గ్రామములలో ఎవ రైనా ఉంటే వారి వివరములను వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 14405 కు గాని ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి సెల్ నెంబర్ 9440902428 గాని తెలిపినచో సమాచారము ఇచ్చిన వారి పేరు,వివరాలు గోప్యంగా ఉంచి , వెంటనే సదరు గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించి ,వారి పై కేసులు నమోదు చేయబడును! మరియు అందరితో నవోదయ-2.0 కార్యక్రమము లో సాధనకై



పాటుపడి సహకరిస్తామని ప్రతిజ్ఞ చేయడమైనది! మరియు ప్రచార రథం ద్వారా కొత్తగూడెం, బందంచెర్ల ,జగ్గవరం, వెలగపాడు, వీరద్రాపురం గ్రామాలలో నాటు సారాయి నిర్మూలన కొరకు ప్రచారము విస్తృతంగా చేయడమైనది! అలాగే ఈ రోజు టి.నరసాపురం మండలం కొత్తగూడెం గ్రామము , ఊరు శివారు అటవీ ప్రాంతం లో కొత్తగూడెం గ్రామము కు చెందిన పుల్లవరపు విజయశాంతిలి పుల్లవారపు నాగరాజు కు సంభందించిన ప్లాస్టిక్ డ్రమ్ము లలో నిల్వ ఉంచిన (600) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి (5) లీటర్లు నాటు సారాయి స్వాధీనం చేసుకొని , వారిద్దరి పై కేసు నమోదు చేయడమైనది!అలాగే ఈ రోజు



చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించగా , ఊరు శివారు లో కొనకళ్ళ దమయంతి వద్ద నుండి (5) లీటర్లు నాటు సారాయి స్వాధీనం చేసుకొని , ఆ మహిళ పై నాటు సారాయి కేసు నమోదు చేయడమైనది! ఈ కార్యక్రమములో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్, జె .జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

# రామాలయం వివాదంపై ముగిసిన విచారణ ?

**కమీషనర్ కు నివేదిక సమర్పించనున్న జాయింట్ కమిషనర్ కృష్ణవేణి.**

**రామాలయ వివాద పరిష్కారానికి ప్రత్యేక కమిటీ నియమించాలని శ్రీరామ భక్తులు కోరుతున్నారు.**

జన సముద్రం న్యూస్ మార్చ్ 21 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం

ఏప్రిల్ 6 మరియు 7 తేదీలలో దివ్య క్షేత్రం భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణం, శ్రీరామ పట్టాభిషేకం మహోత్సవాల సందర్భంగా భద్రాచలం రామాలయంలో వివాదం ఏర్పడిన విషయం వయ తెలుగు రాష్ట్ర ప్రజలకు తెలిసిన విషయమే, ఈ సందర్భంలో అంకురార్పణ సకాలంలో జరగకపోవడం అందుకు కారణం మీరంటే మీరని ఒక రిపై మరొకరు నిందించుకోవడంతో ఆదిలోనే హంసపాదా , అన్న విధంగా అంకురార్పణ ఆలస్యం కావడం శ్రీరామ భక్తులను తీవ్ర మనోవేదనకు గురిచేసింది. ఈ సంఘటనతో దేవాదాయ కమిషనర్ జాయింట్ కమిషనర్ కృష్ణవేణి ని విచారణ జరపవలసిందిగా ఆదేశించడంతో జెసి భద్రాచలం వచ్చి రామాలయంలో కూలంకషంగా విచారణ జరిపినట్లు తెలుస్తోంది. గతంలో రామాలయం ఈవోగా కూడా పనిచేసిన అనుభవం ఉన్న కృష్ణవేణి కి రామాలయం పై పూర్తి అవగాహన ఉన్నందున సవివరమైన నివేదికను కమిషనర్ కు అందజేస్తారని భక్తులు భావిస్తున్నారు. సుమారు గత పదేళ్లుగాఅనేక వివాదాలతో శతమతమవుతూ న్యాయస్థానాలను కూడా ఆశ్రయించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డ భద్రాచలం రామాలయంలో పరిస్థితులను చక్క దిద్దాలంటే స్వయంగా ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవలసిన పరిస్థితులు భద్రాచలం రామాలయంలో ఏర్పడ్డాయని కావున ఈ విషయంలో



ప్రభుత్వం వెంటనే స్పందించి శ్రీరామనవమి ఉత్సవాలు ముగిసిన అనంతరం రామాలయం విషయంలో ప్రత్యేక కమిటీ నియమించి గత 10 ఏళ్లకుపైగా రామాలయంలో నడుస్తున్న వివాదాలకు పులిస్టాప్ పెట్టాలని రామభక్తులు కోరుతున్నారు.



## కన్నుల పండుగగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణం

మార్చి 21 జన సముద్రంన్యూస్ చింతపల్లి.శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు..6 వ రోజు కొండపైకి పోటెత్తిన భక్తులు. ప్రతిరోజు హోమాలు, స్వామీజీల ప్రవచనాలు.. ప్రతిరోజు అన్న ప్రసాద వితరణ.. కన్నుల పండుగగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణం.. చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్ లో కొండ పైన ఉన్న వెంకటేశ్వర స్వామి సన్నిధిలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు 6 రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈరోజు శుక్రవారము మండపారాధన ,వేద విన్నపము, చక్ర తీర్థము, తీర్థ ప్రసాద గోష్టి , రుద్ర హోమము నిర్వహించారు. సాయంత్రము తులాభారం నిర్వహించారు. వెంకటేశ్వర స్వామికి, లక్ష్మీనరసింహస్వామికి ,వేణుగోపాల స్వామికి భక్తులు తులాభారం చేశారు. వెంకటేశ్వర స్వామి ప్రాంగణంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల్ స్వామి తిరు కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. తర్వాత తీర్థ ప్రసాద వితరణ, అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఊరే .లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు, వేణుగోపాల్ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ అంగిరేకుల. లక్ష్మమ్మ గోపాల్, ఆలయ ట్రస్టు సభ్యులు, భక్తులు, వ్యాపారస్తులు ,ఆర్యవైశ్య సంఘం నాయకులు, పురోహితులు , వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



## ఎండలు తీవ్రత ఎక్కువగా ఉంది ప్రజల అప్రమత్తంగా ఉండండి

## చిట్వేలి

జనసముద్రం మార్చి 21 అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మార్చి నెల లోనే ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిట్వేలలో ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న వైద్యులు డాక్టర్ అన్సారీ తెలియజేశారు ముఖ్యంగా రైతులు పంట పొలాలు లోకి వెళ్లేటప్పుడు ఉదయం 11 గంటలకే తమ పనులు ముగించుకుని తిరిగి వచ్చే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు అలాగే ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలతో కూడా ఎటువంటి ఇబ్బంది కలిగించిన విధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఎవరు కూడా వడదెబ్బ బారిన పడకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు ప్రోటీన్లతో కూడిన ఆహారాన్ని తీసుకుంటూ ఆకుకూరలు పాలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలని తెలియజేస్తూ ఆహారం తీసుకునేటప్పుడు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు రాబోవు ఏప్రిల్ మే నెలలో ఎండలు తీవ్రతంగా ఎక్కువ ఉండవచ్చునని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కోరారు ప్రతి ఒక్కరూ ఎక్కువగా నీరు తీసుకోవాలని వైద్య సిబ్బంది మీకు అందుబాటులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకువస్తారని వాటిని కూడా వినియోగించుకోవాలని తెలియజేశారు



# బీబీనగర్ ఎమ్మార్వో సస్పెన్షన్ పట్ల హర్షం

## -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.21)

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-విధుల పట్ల అలసత్వాన్ని ప్రదర్శించిన బీబీనగర్ ఎమ్మార్వో ని జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ చేయడాన్ని హర్షిస్తున్నామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో రెవెన్యూ డిపార్ట్మెంట్ తో పాటు ఇతర డిపార్ట్మెంట్లలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్న,అవినీతికి పాల్పడుతున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.



## చిట్వేలు కస్తూరిబా పాఠశాలపై తీవ్రస్థాయిలో విమర్శలు

చిట్వేలి జనసముద్రం మార్చి 21

అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఎంతోమంది నిరుపేద కుటుంబంలో పుట్టి రెగ్యులర్ గా చదువుకునే అవకాశం లేక చదువు మానేసిన అనేకమంది పిల్లలు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసి వారికి అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ ఉంటే చిట్వేలు కస్తూరిబా పాఠశాలలోపనిచేసే కొంతమంది సిబ్బంది పనితీరు పిల్లల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు విశ్వసనీయ సమాచారం ప్రకారం ఇటీవల కొద్ది రోజుల క్రితం జరిగిన సంఘటన అక్కడ చదివే బాలికల తల్లిదండ్రులను తీవ్ర భయాందోళనలను గురిచేసిందిఇటీవల కస్తూర్బా పాఠశాలలో చదివే చెర్లోపల్లి గ్రామానికి చెందినఒక బాలికను అక్కడ పనిచేసే ఉపాధ్యాయురాలు తీవ్రంగా మందలించి కొట్టడంతో ఆ బాలిక పాఠశాలకు పోవడానికి కూడా వెనుకంచి వేస్తుంది అంటే ఆ ఉపాధ్యాయురాలు ఏ స్థాయిలో ఆ అమ్మాయిని వేధించిందో అర్థమవుతుంది అక్కడ చదివే బాలికలు చదువు మానేసి ఇంటిదగ్గర ఆర్థిక స్తోమత లేని పిల్లలు ఆ బాలికలకు తిరిగి విద్యను అంది అందించాలనే ఉద్దేశం అయినప్పటికీ కూడా ఇలాంటి వారి వల్ల కస్తూరిబా పాఠశాలలో పనితీరుపైనే విమర్శలు వస్తున్నాయి ఆ బాలికకు గత నాలుగు రోజుల నుంచి బాలిక తండ్రి హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ ఉన్నప్పటికీ ఆ అమ్మాయికి ఇంకా సరైన విధంగా ఆరోగ్యం కుదుటపడలేదంటేఏ స్థాయిలో పనిష్మెంట్ ఇచ్చారో అర్థమవుతుంది ఎవరైనా తప్పు చేస్తే సంబంధిత ఉపాధ్యాయులు ఆ ప్రిన్సిపల్ కు కంప్లైంట్ చేయాలి లేకపోతే ఆ సంబంధిత పేరెంట్స్ ని పిలిచి వారికి విషయం తెలియజేయాలి అలా కాకుండా ఇలా భయభ్రాంతులను చేస్తే బాలికలు అక్కడ చేరడానికి సమస్యలు వస్తాయి తక్షణమే స్పందించి మండల జిల్లా స్థాయి ఉన్నతాధికారులు అక్కడ బాలికకు కఠినమైన శిక్షలు విధించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాల్సిందిగా బాలిక తండ్రి కోరుచున్నాడు



**1.తాళ్ల గూడెం గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా బోనాలతో ప్రదర్శన నిర్వహిస్తున్న మహిళలు గ్రామస్తులు**

**2. తాళ్ల గూడెం గ్రామంలో గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లికి మొక్కులు, బోనం చెల్లిస్తున్న మహిళలు**

## తాళ్లగూడెం లో వైభవంగా బోనాల ప్రదర్శన

**-లక్ష్మీ తిరుపతమ్మ తల్లికి బోనాలు సమర్పించిన మహిళలు**

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు, గ్రామస్తులు**

కామేపల్లి, మార్చి 21 కామేపల్లి మండల పరిధిలోని తాళ్ల గూడెం గ్రామంలో వేంచేసి ఉన్న గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లి కి మహిళ లు, భక్తులు, గ్రామస్తులు శుక్రవారం భారీగా బోనాలు సమర్పించారు.ఇటీవల తాళ్ల గూడెం లో గోపయ్య సమేత లక్ష్మి తిరుపతమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పుచ్చకాయల వెంకటేశ్వర్లు సారధ్యంలో గోపయ్య సమేత లక్ష్మి తిరుపతమ్మ తల్లికి కళ్యాణం ను వైభవంగా నిర్వహించారు. ఆ రోజు నుండి ఎంతో నిష్టతో పూజలు చేసిన ఆ గ్రామ ప్రజలు, మహిళలు 16 రోజుల పండగ సందర్భంగా గ్రామంలో మహిళలు బోనాలు ఎత్తుకొని మేళతాళాలతో గ్రామ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు.అనంతరం గోపయ్య సమేత లక్ష్మి తిరపమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. మొక్కులు కూడా చెల్లించారు.ఈ కార్యక్రమంలో పుచ్చకాయల వెంకటేశ్వర్లు, పుచ్చకాయల బాబు, పుచ్చకాయల కృష్ణ యాదవ్,పుచ్చకాయల చిన్న వెంకటేశ్వర్లు, ఎర్రబోయిన నాగేశ్వరరావు, పుచ్చకాయల వీరనారి, రమేష్,పుచ్చకాయ ల కోటయ్య, వెంకట కృష్ణ, పుచ్చకాయల శ్రీను,వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ గ్రామ సభలకు హాజరు గాని ప్రజలు : బత్తుల వెంకటేశ్వర్లు.

జన సముద్రం న్యూస్, బూర్గంపాడు,మార్చ్ 21.

గ్రామ సభలకు ఉపాధి కార్మికులు రాలేని పరిస్థితి, రోజువారి వేతనం వంద రూపాయలు కూడా పడటం లేదని గ్రామ సభలకు వచ్చి మేము ఏమి చేయాలని ఉపాధి కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని భత్తుల వెంకటేశ్వర్లు అన్నారు.కొలతల పేరుతో ప్రభుత్వం, అధికారులు మోసం చేస్తున్నారని ఎర్రటి ఎండలో ఉదయం 6 గంటలకు పోయి 12 గంటల దాకా పని చేస్తున్న కానీ అధికారులు మంచినీళ్లు అందించటం లేదని, ఎండల్లో టెంట్లు వేసే పరిస్థితి లేదని కటిక నేల తవ్వుతున్న తెగని పరిస్థితి అధికారులకు ప్రభుత్వానికి ఎటువంటి దయాదాక్ష లేకుండా 300 రూపాయలు కూలి పడకుండా 100 మాత్రమే పడుతున్నాయని ఈ పని మేము చేయలేకపోతున్నామని మేము ఎండాకాలం లో పని దొరక్క ఉపాధి పనికి వెళ్తున్నామని ఆ పనిలో కూడా కూలి పడట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రభుత్వం ఇలాంటి తప్పుడు విధానాలతో ఉపాధి కార్మికుల పొట్ట కొడుతున్నారని అందుకు గ్రామ సభలకు ప్రజలు ముందుకు రాలేని పరిస్థితి అని,పని లేక ఇతర జిల్లాలకి ఇతర రాష్ట్రాలకి వలసలు పోయే పరిస్థితి గతంలో 2000 లో ఉండేది కానీ యూపీఏ ప్రభుత్వం అధికారంల్లోకి వచ్చిన తర్వాత ఇతర రాష్ట్రాలకు ఇతర జిల్లాలకి వలసలు పోవద్దని వారు వారి గ్రామంలోనే పని చేసుకోవాలని వలసల్ని అరికట్టాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని చట్టం వామపక్షాల ఆధ్వర్యంలో వచ్చింది కానీ, ఈ చట్టానికి తూట్లు పొడుస్తూ ఉపాధి పనిని ప్రజలకు దూరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించకుండా ఉండటం వల్లఈ పనిని దూరం చేసే పద్ధతిలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తుందని, ఇంత దారుణమైన



పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందని ఆ విధానాలకి ఉపాధి కార్మికులు పెద్ద ఎత్తున సమ్మె ఆందోళన పోరాటంలోకి రావాలని,మార్చి 22న బూర్గంపాడు ఎంపీడీవో ఆఫీస్ లో మండలం మొత్తం మీద ఆడిట్ జరుగుతుంది తప్పనిసరిగా ఉపాధి కార్మికులు కచ్చితంగా హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి నర్సింగ్ లింగస్వామి, సిపిఎం సీనియర్ నాయకులు బుర్ర వెంకన్న, ఎల్ ఎల్త్ బాలరాజు, సత్యనారాయణ, పాయం రాజు, దుర్గ, రవణమ్మ ,నరేష్ పాల్గొన్నారు.

# దళారుల చేతుల్లో దగా పడుతున్న రైతన్న : బత్తుల వెంకటేశ్వర రెడ్డి.

జన సముద్రం న్యూస్, పినపాక, మార్చ్ 21.



సమాజ మనుగడలో ప్రధాన భూమిక పోషిస్తున్న వ్యవసాయ రంగాన్ని పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని పినపాక మండలం తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బయ్యారం క్రాస్ రోడ్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ నేటి పాలకులు రైతుల సంక్షేమాన్ని విస్మరించడం ఆందోళన కలిగిస్తుందని, ఇప్పటికి 70 శాతం మంది ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నప్పటికీ పాలకులు మాత్రం వ్యవసాయ రంగంపై పట్టింపు లేకుండా ఉన్నారన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటలను మధ్య దళారులు, వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పండించిన పంటలకు సరైన ధర రాక తెచ్చుకున్న అప్పులు తీరక అనేక అవస్థలు పడుతున్న రైతు ల బాధను పట్టించుకోవడం లేదని, రైతుల భూములను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధంగా చట్టాలను రూపొందించి ప్రభుత్వాల తమ నైజాన్ని చాటుకుంటున్నాయని విమర్శించారు.చిన్న, సన్నకారు రైతులకు తగిన ప్రోత్సాహాలు ప్రకటించాలని అన్నారు.



1.కామేపల్లి హైస్కూల్లో పరీక్ష కేంద్రానికి వెళ్తున్న విద్యార్థులు

2. పరీక్ష రాసి తిరిగి వెళుతున్న విద్యార్థినిలు

# కామేపల్లి లో ప్రశాంతంగా ఎస్ ఎస్ సి పరీక్షలు

కామేపల్లి జనసముద్రం మార్చి 21:

మండలంలో శుక్రవారం ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు రెండు కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగాయి. కామేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో 162 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 161 మంది హాజరయ్యారు ఒక విద్యార్థి హాజరు కాలేదు. ఎం జె పల్లిమహైస్కూల్లో 128 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 127మంది పరీక్ష రాశారు ఒక విద్యార్థి పరీక్ష రాయలేదు. దీంతో మండలంలో మొత్తం 290 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఇద్దరు విద్యార్థులు గైరాజర్ అయ్యారు దీంతో ఈ రెండు కేంద్రాల్లో 288మంది విద్యార్థులు పరీక్షలు రాశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుపుకుండ ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు పరీక్ష కేంద్రాలను తహసిల్దార్ సుధాకర్, ఎంఈఓ వెంకట్ పరిశీలించారు.

# రేపు జరిగే నిరసన కార్యక్రమంలో కార్మికులు పాల్గొనండి: హెచ్ ఎం ఎస్ కార్మిక యూనియన్ నాయకుల పిలుపు:

జన సముద్రం న్యూస్ మార్చి 21: జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ సర్వీస్ బిల్డింగ్ వద్ద శనివారం జరిగే కార్మికుల డిమాండ్ల సాధన నిరసన కార్యక్రమంలో కార్మికులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు కోరారు, హెచ్ఎంఎస్ యూనియన్ సెంట్రల్ కమిటీ నాయకులు తిప్పారపు సారయ్య మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకుంటలేవని వెంటనే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి యాజమాన్యాన్ని, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను నిర్వహిస్తున్న ప్రైవేట్ కంపెనీ (పవర్ మేక్) వెంటనే పరిష్కరించాలన్నారు, 2016 సంవత్సరం నుండి ఫిక్స్డ్ కార్మికులకు 8.33 బోనస్ చెల్లించాలని, ఫిక్స్డ్ కార్మికులకు ఈఎస్ఐ వైద్య సౌకర్యం కల్పించాలని, ఐదు సంవత్సరాలు నుండి పనిచేస్తున్న స్కిల్డ్ లేని కార్మికులకు వెంటనే స్కిల్డ్ ప్రమోషన్ కల్పించాలని పెరిగిన వేతనాలను చెల్లించాలని, రెండు సంవత్సరాలుగా ఆన్ స్కిల్డ్ కార్మికులుగా పని చేసి పనిలో నైపుణ్యం కనబరిచిన కార్మికులకు స్కిల్డ్ ప్రమోషన్ ఇవ్వాలని, గత ఐదు సంవత్సరాలుగా స్కిల్డ్ ప్రమోషన్లు ఇవ్వడం లేదని, ప్రతి సంవత్సరం దసరా పండుగకు ఒక నెల వేతనం బోనస్ గా చెల్లించాలని, మంచిర్యాల నుంచి విధులకు వచ్చే కార్మికులకు పెగడపల్లి, గంగిపల్లి, ఎల్కంటి, టేకుమట్ల, ఇందారం, మీదుగా హాజరయ్యే కాంట్రాక్టు కార్మికులకు ప్లాంట్ లోపల వరకు బస్సు సౌకర్యం కల్పించాలని, ఫిక్స్డ్ కార్మికులకు పండుగ సెలవు దినాలలో విధులు నిర్వహిస్తే"సి "ఆఫ్ కాకుండా డబుల్ వేతనం చెల్లించాలని, జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ లో పవర్ మేక్ కంపెనీ టెండర్లు వేసినప్పుడు 70 శాతం లోకల్ వ్యక్తులకు, 30 శాతం ఇతర రాష్ట్రాల వారికి అని సింగరేణి యాజమాన్యంతో 610 జీవ ప్రకారం ఒప్పందం చేసుకుని వాటిని పవర్ మేక్ కంపెనీ ఉల్లంఘిస్తుందని వెంటనే 610 జీవోను జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నందు అమలు




చేయాలని, ఫైర్ డిపార్ట్మెంట్లో ఇతర విభాగాలలో అకారణంగా తీసివేసిన కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని, (కె ఆర్ ఎస్)( వి వి ఆర్ గణపతి) నుండి కార్మికులకు రావలసిన ప్రావిడెంట్ ఫండ్ ను సింగరేణి యాజమాన్యం, పవర్ మేక్ కంపెనీ ఇప్పించాలని, జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ లో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మె చేపట్టి హక్కులను సాధించుకోవడం జరుగుతుందని తెలిపారు, వారి వెంట హెచ్ ఎం ఎస్ శ్రీరాంపూర్ ఏరియా నాయకులు నామాల శ్రీనివాస్, నోముల బాలయ్య ఉన్నారు




# బీటీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి

## -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.21)జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం మాదారం నుండి సిరివేనికుంట వరకు బీటీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మూడు నెలల క్రితం మాదారంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బీటీ రోడ్ పనులు ప్రారంభిస్తున్నట్టుగా కొబ్బరికాయ కొట్టిన ప్రదేశంలో పరిశీలించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వచ్చేముందు హడావిడిగా స్థానిక ఎమ్మెల్యే బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్నట్టుగా కొబ్బరికాయ కొట్టి నేటికీ పనులు ప్రారంభించలేదన్నారు.బీబీనగర్,భువనగిరి రెండు మండలాలను కలిపేటటువంటి రోడ్డును గడిచిన ప్రభుత్వాలు విస్మరించాయని అన్నారు.కేవలం రెండు కిలోమీటర్ల పొడవు ఉన్నటువంటి ఇట్టి రహదారికి వెంటనే నిధులు మంజూరు చేసి,ఈ వేసవిలోనే పనులు పూర్తి చేయాలని కోరారు.బీటీ రోడ్డు లేనందున ఈ రోడ్డు వెంట ప్రయాణించేటువంటి వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారని,వర్షాలు పడ్డప్పుడు రోడ్లు గుంతలమయం కావడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు.ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,నాయకులు బండారు శ్రవణ్ కుమార్,వెల్వర్తి విక్రమ్,సందెల వంశి,వెల్వర్తి సంపత్,నానంచెర్ల వెంకటేష్ పాల్గొన్నారు.



# సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టిన జూపల్లి

జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట మండలం వేదాంతపురం గ్రామపంచాయతీలో నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిసి రోడ్లకు మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు.తో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.జూపల్లి రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. బట్టి విక్రమార్క. తుమ్మల నాగేశ్వరరావుల. సారథ్యంలోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని ఇందరమ్మ ఇల్లు అలాగే సిసి రోడ్లు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్నే మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రతి పల్లెను పట్టణం మాదిరిగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కృషి చేస్తున్నారని.ఈ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని ప్రతిపక్షాలు చెప్పే కల్లబొల్లి మాటలు ఎవరు నమ్మే పరిస్థితులు లేరని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కూన చిన్నారావు. నాయకులు దాది వెంకటేశ్వరరావు. సంగీత సత్యనారాయణ. పాలవలస వినాయకరావు. గడ్డం వెంకటేశ్వరరావు. దాది సింగరాజు. గ్రామ ప్రజలు కూనా సుబ్రహ్మణ్యం. గడ్డం సురేంద్ర. రారా రమేష్. వాసం సోమమ్మ. గడ్డం వెంకటమ్మ.దాదిమంగ. గురింద వెంకట రాజమ్మ. దాదిమంగా. పసుపులేటి నాగమణి. బేతి వెంకటలక్ష్మి. దాది మంగ. తదితరులు పాల్గొన్నారు,



# నిత్యం కరెంటు సమస్యలను ఎదుర్కొంటున్న స్థానికులు

జనసంద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 22హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్య నగర్ ఫేజ్ 3 కాలనీలో నిత్యం కరెంట్ ట్రిప్ అవుతున్నదనికాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు ఎలక్ట్రికల్ ఏ ఈ ని పిలిచి కాలనీ వారితో కలసి పరిశీలించి త్వరితగతిన సమస్యను పరిష్కరించాల్సిందిగా ఏ ఈ ని ఆదేశించిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాస రావు ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ, కాలనీ వారు విద్యుత్తు ఉత్పాదన హెచ్చు తగ్గులు వలన ప్రతి రోజు విద్యుత్తు అంతరాయం నిత్యం కలుగుతున్నదని, ఇంట్లోని ఎలక్ట్రికల్ సామానులు కాలిపోతున్నాయని నా దగ్గరకు వచ్చి విజ్ఞప్తి మేరకు, తక్షణమే ఎలక్ట్రికల్ ఏ ఈ ని పిలిచి కాలనీ లో పర్యటించి ఎక్కడ సమస్య ఉన్నదో తెలుసుకొని ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయమని చెప్పి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని శుక్రవారం నాడు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, భాగ్య నగర్ ఎలక్ట్రికల్ సెక్షన్ ఏ ఈ దయానంద్ లైన్ మెన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యము బండి రమేష్

జనసంద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 22కూకట్పల్లి నియోజకవర్గంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూచీగా ఉంటారని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం తో పాటు ఎస్సీ వర్గీకరణ చేపట్టిన సందర్భంగా శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్ లో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేసి తీరుతుందని హామీ ఇచ్చారు.మహిళ, యువజన అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వాటిని ఉపయోగించుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా కార్యకర్తలు రాహుల్ గాంధీ జిందాబాద్ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అద్యక్షులు తూము వేణు, డివిజన్ ప్రెసిడెంట్ మోయుజుద్దీన్, విటల్ రెడ్డి, నరసింహ, ప్రకాష్ ముదిరాజ్, జమీర్, నజీర్, నయీమ్, శివ చౌదరి ,రమణ, పల్లపు వేణు, మస్తాన్ రెడ్డి, భరతమా ,రేష్మ తదితరులు పాల్గొన్నారు.



# మైసమ్మ దేవాలయం తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు:

జన సముద్రం న్యూస్ జైపూర్ మార్చి 21: జైపూర్ సింగరేణి థర్మల్ ప్లాంట్ నందు గల మైసమ్మ తల్లి దేవాలయం తొమ్మిదవ వార్షికోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున చండీయాగం ఘనంగా నిర్వహించారు, చండీయాగంలో 9 మంది దంపతులు పాల్గొని, నవదుర్గలుగా తొమ్మిది మంది చిన్నారులను పూజించడం జరిగిందని, జైపూర్ పవర్ ప్లాంట్ నందు నూతనంగా నిర్మించి ప్రారంభించిన సీతారామ చంద్రాలయం మండలం రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అర్చకుల ఆధ్వర్యంలో మండల పూజ ఘనంగా నిర్వహించారు, పూజా కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఇంచార్జ్ (ఈడి) కే శ్రీనివాసులు , దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరికీ అన్నప్రసాదాలు వితరణ చేశారు, ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సింగరేణి జిఎం ఏం శ్రీనివాస్, ఎస్ ఓ టు జి ఎం సత్యనారాయణ, చీఫ్ ఆఫ్ ఓ అండ్ ఎం జె ఎన్ సింగ్, ఏజీఎం (సివిల్) కె ఎస్ ఎన్ ప్రసాద్, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, ఏజీఎం (ఈ అండ్ ఏం) మదన్మోహన్, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారం, సీనియర్ పర్సనల్ మేనేజర్ ఠాకూర్ మోహన్ సింగ్ పాల్గొన్నారు





# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.21) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ లో విలీనం అయినా గ్రామం అవుషాపూర్ లో నూతనంగా వేస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యుజిడి) పనులను పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ గత చాలా కాలంగా ఇక్కడ సరిగా డ్రైనేజీ వ్యవస్థ లేదు అని,ఇక్కడ ప్రజలు చాలా ఇబ్బందిగా ఉందని తెలుపడంతో వెంటనే మా పాలక వర్గం సహకారంతో ఇక్కడ యుజిడి పనులు ప్రారంభించడంతో అక్కడ ప్రజలు హర్షం వ్యక్తం చేశారాని తెలుపుతూ,రానున్న రోజుల్లో పదవిలో ఉన్న లేకున్నా ఘట్కేసర్ మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే.మాధవ రెడ్డి,జంగయ్య,మల్లారెడ్డి,కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాగరాజు ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ రెడ్డి,మేకల సునీల్,చందు,శివ పాల్గొన్నారు....

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం 22 మార్చి,2025

## జె టి ఎక్స్ సంస్థ వారి సహకారంతో డివిజన్లోని మహిళలకు ట్రైనింగ్ ఇచ్చి వారికి కుట్టు మిషన్లు ఇస్త్రీ పెట్టెలు అందించారు



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 22
124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జయశంకర్ కాలనీలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ వారి ఆధ్వర్యంలో, జె.టి.ఎక్స సంస్థ వారి సహకారంతో డివిజన్ లోని మహిళలకు ట్రైనింగ్ ఇచ్చి వారి నైపుణ్యాలకి అనుగుణంగా వారికి కుట్టు మిషన్లు, ఇస్త్రీ పెట్టెలు, నిత్యావసర సరుకులు అందిస్తూ వారి భవిష్యత్ కు భరోసా ఇస్తూ, నిర్వహించిన మహిళా జీవనోపాధి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వారి చేతులమీదుగా కుట్టు మిషన్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ వారు మా డివిజన్ లో ఎన్నో సహాయ కార్యక్రమాలు చేసారని అన్నారు. కరోన టైం లో కూడా ఎంతో మందికి సహాయం చేసి ఆదుకున్నారని గుర్తుచేశారు. డివిజన్ లో ఉన్న పేద మహిళలకు వారికి ఆసక్తి ఉన్న రంగాలలో శిక్షణ ఇస్తూ, చిన్న పిల్లలకు చదువులు చెప్తూ, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియచేసారు. భవిషత్తులో కూడా ఇటువంటి మంచి కార్యక్రమాలు చేసి డివిజన్ లో ఉన్న పేద వారికి ఆసరాగా ఉండాలని అన్నారు.
కార్యక్రమంలో నాయకులు గుడ్ల శ్రీనివాస్, మల్లేష్, పోశెట్టిగౌడ్, యాదగిరి, కుమార్, షేక్ బీబీ
యునైటెడ్ వే ఆ హైదరాబాద్ సభ్యులు కె.రాములు, ప్రశాంత్, పి.రమేష్, టి.శ్రీపతి, ఎం.అక్షిత, కె.లక్ష్మీ, ఈ. విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన గోలి నరేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.21)
బీబీనగర్ పట్టణ కేంద్రంలోని ఎల్ఆర్ రాక్ హైట్ వెంచర్ నందు నిర్మిస్తున్న మార్కండేయ మరియు శివాలయం నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ.100000/- లక్ష రూపాయలను విరాళంగా దేవాలయం నిర్మాణ కమిటీకి అందజేసిన బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఓవలదాస్ శివయ్య, ఉపాధ్యక్షుడు వంగరి భద్రశం, ప్రధాన కార్యదర్శి వంగరి మధు,కోశాధికారి పరాంకుశం, సతయ్య,కార్యవర్గ సభ్యులు వీరేశం,వీరాస్వామి,



శంకర్,నిత్యానంద్ తదితరులు పాల్గొనటం జరిగింది.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం దొడ్ల వెంకటేశ్ గౌడ్



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 22
తెలంగాణ శాసనసభలో బీసీలకు 42 శాతం,ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణ, 42 శాతం తో బీసీ రిజర్వేషన్ బిల్లు చట్టబద్ధత కల్పించడం ఇందుకు నిదర్శనమనీ అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల మద్దతు పొందిన ప్రభుత్వమని, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వమని అన్నారు. మహిళలకు ఎన్నో అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేపట్టారని, నీరుపేదలైన అన్ని వర్గాలకు సంబంధించిన వారికి ఉపాధి కల్పించే దిశగా రాజీవ్ యువ వికాసాం పథకం ప్రవేశ పెట్టారని, ఈ పథకం ప్రతి ఒక్కరు సద్వినియం చేసుకొని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, కాశినాథ్ యాదవ్, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, యాదగిరి, ముజీబ్, మహేష్, ఖలీమ్, షకీల్ మున్నా, మోజెస్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, మధులత, రామదాసు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిథులు



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 22
కూకట్పల్లి నియోజకవర్గంలో కెపిహెచ్బి 114 డివిజన్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిథులు. జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, పాల్గొని మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు..
అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో మహిళలను కోటీశ్వరాలను చేసే దిశగా అడుగులు వేస్తున్న రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళ్తున్నాం. రండి రమేష్ మాట్లాడుతూ ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్న యమునా వారి టీం కి అభినందనలు తెలియజేశారు ఇలాంటివి రాబోయే కాలంలో మరెన్నో ప్రారంభించాలని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు ఐ ఎన్ డి సి సెంట్రల్ కమిటీ సెక్రటరీ కరుణాకర్ నాయుడు, పుష్ప రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవరావు, మేకల మైకల్ డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మ, సంధ్య, పొన్నం రజిత, జోజమ్మ, బండి సుధా, లక్ష్మీ అరవింద, పొడుగు అప్పారావు, నజీర్, అక్బర్, శివ చౌదరి, రమణ, కూకట్పల్లి క్రిస్టియన్ మైనార్టీ కోఆర్డినేటర్ క్రిస్టోఫర్, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, కృష్ణారెడ్డి, గిరి నాయుడు, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా
(మార్చి.21) జనసముద్రం న్యూస్
భువనగిరి పట్టణంలోని గంజ్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజు నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు.పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు.అన్ని గదులను కలెక్టర్ కలియ తిరిగి పర్యవేక్షణ చేశారు.



## ఘనంగా అంతర్జాతీయ అటవీ దినోత్సవం



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మార్చి 21
పర్యావరణ పరిరక్షణ కోసం అడవులు ఎంతో గాను దోహదపడతాయని ఎఫ్ ఆర్ ఓ గులాబ్ సింగ్ అన్నారు. అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని అటవీ శాఖ ఆధ్వర్యంలో అదిలాబాదులోని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ అధికారులు పట్టణంలో ర్యాలీ చేపట్టారు. అడవులను రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు . అడవులలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఎవరైనా చెట్టు నరికిన వెంటనే సమాచారం అందించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అక్రమ అరెస్టులు ఎందుకు

### -దాసరి పాండు సీఐటీయ జిల్లా అధ్యక్షులు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.21)
జనసముద్రం న్యూస్ భువనగిరి:
రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రజల సమస్యలన్నీ పరిష్కారం చేస్తాము అని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా నాయకులను అక్రమ అరెస్టులు ఎందుకు చేస్తున్నారని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు.శుక్రవారం రోజున సీఐటీయు ఆధ్వర్యంలో అసంఘటితరంగా కార్మికుల సమస్యలు హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాల్లో పాల్గొనడానికి వెళుతున్న వెళ్లడానికి సిద్ధమవుతున్న కార్మికులను సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు లను అక్రమ అరెస్టు చేయడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ గత ప్రభుత్వము కార్మికుల ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైనది.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, కార్మిక చట్టాలు అమలు చేస్తామని,





కార్మికుల సంక్షేమం కోసమే పాలన ఉంటుందని కనీస వేతనాలు చెల్లిస్తామని,అనేక వాగ్దానం చేసి అధికారంలోకి రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిపోతున్న ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని,కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరిగే మహాధర్నాలోకి ధర్నాలో పాల్గొనడానికి వెళ్తున్న హమాలి కార్మికులను నాయకులు అరెస్టు చేయడంఎంతవరకుసమంజసంఅని ప్రజాపాలనంటే అక్రమ అరెస్టులు,కేసులు పెట్టడమా అని వారు ప్రశ్నించారు.వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేసి అసంఘటిత కార్మికులకు సంక్షేమం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.
ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులుఐలయ్య,నరసింహ,సిద్ధయ్య, బాల మల్లయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా. దినోత్సవ వేడుకలు వెటర్నరీ హాస్పిటల్ మహిళలకు ఘనంగా సన్మానం...

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –
యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సార్పు సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల గారి ఆధ్వర్యంలో వెటర్నరీ హాస్పిటల్ ఆవరణ లో సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సేవాధికార సంస్థ సెక్రటరీ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ మహిళా దినోత్సవం ఎలా జరుపుకోవాలి అంటే మహిళలు అందరూ ఎలా బలోపేతం కావాలో , న్యాయ సేవలను ఎలా ఉపయోగించుకోవాలో చట్టాలనుమహిళలుఏరకంగాఉపయోగించుకోవాలని విషయాన్ని అవగాహన చేశారు అదేవిధంగా మహిళలచట్టాలకోసంమాట్లాడుతూ గ్రుహింసహింస చట్టము అంటే వాళ్లు కుటుంబంలో ని బాధితులు ఏ రకమైనటువంటి సహాయాన్ని మరియు న్యాయ సలహాలను అదే విధంగా పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపులు అనే ఉంటాయి కాబట్టి ఎక్కడా స్త్రీలు పనిచేసిన కూడా వారి మీద లైంగిక వేధింపులు జరిగినప్పుడు ఏ రకంగా వాళ్ళ మీద మనము రిపోర్ట్ చేయొచ్చు అక్కడ కమిటీలు ఏర్పాటు చేసి కమిటీల ద్వారా సమస్యను మనము రిపోర్ట్ చేయడానికి అవకాశం ఉంటుందనేది చెప్పడం జరిగింది అదేవిధంగా మహిళలు టోల్ ఫ్రీ నెంబర్లను 181 ఉపయోగించుకోవాలని మరియు పిల్లల కోసం ఉన్నటువంటి 1098 గాని 112 గాని వినియోగించుకోవాలి. అని చెప్పడం జరిగింది తర్వాత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కౌన్సిలింగ్ అనేది చాలా ఉపయోగంలో ఉన్నటువంటిది , కాబట్టి కౌన్సిలింగ్ కచ్చితంగా అందరు వినియోగించుకోవాలి భువనగిరి జిల్లాలో మనకి కౌన్సిలింగ్ సెంటర్లు ఉన్నాయి సఖి సెంటర్లు ఉన్నాయి కాబట్టి కౌన్సిలింగ్ అనేది బాధితులు తీసుకోవాలని తర్వాత ఆడపిల్లల్ని , మరియు మగ పిల్లలని సమానంగా చూడాలని చెప్పడం జరిగింది అదేవిధంగా సి. డబ్ల్యూ. సి . కమిటీ మెంబర్ కూడా చిన్నప్పటి నుంచే పిల్లలు ఏ రకంగా అంటే డివియేషన్ లేకుండా సమానంగా పెంచాలి అని చెప్పడం జరిగింది దాని తర్వాత మహిళలను ఏ రకంగా చేయాలి అనే విషయాన్ని వివరించారు అదేవిధంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఏసీడీపీఓ





గారు మాట్లాడుతూ మహిళా ససి సంక్షేమ శాఖ సెంట్రల్ అండ్ స్టేట్ గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చేటువంటి పథకాలు అన్నిటిని కూడా అవగాహన కల్పించారు అదేవిధంగా జిల్లా ఆరోగ్య సంస్థ నుండి డాక్టర్ వీణ గారు మరియు ఆశ కోఆర్డినేటర్ గారు మాట్లాడుతుంటే మాట్లాడుతూ మేము కూడా అంటే మా గ్రామ స్థాయిలో ఉన్నటువంటి ఆశా వర్కర్లు కూడా మహిళలకు జరిగేటువంటి హింసను గ్రోహింసను కూడా వాళ్ళు కొన్నిసార్లు అక్కడ ఉన్నటువంటి వాళ్లకు శారీరకంగా జరిగే ఎటువంటిది మానసికంగా జరిగే ఒత్తిడిని ఏ రకంగా వాళ్ళు దాన్ని అబ్జర్వ్ చేయాలా ఏ రకంగా వాళ్ళు వేరే వాళ్ళకి రిపోర్ట్ చేయాలని విషయాన్ని కూడా వాళ్ళ దగ్గర కూడా ట్రైనింగ్ ఇవ్వడం అనేది జరిగింది. మీరు గాని మీ సంస్థలు ఉన్నటువంటి గాని గ్రామస్థాయిలో ఉన్నటువంటి కమిటీలు గాని ఆశాలతో కోఆర్డినేట్ చేసుకుంటే ఇంకా మనము సత్ఫలితాలను పొందొచ్చు అనే విషయాన్ని చెప్పడం జరిగింది అదేవిధంగా అదేవిధంగా సి డి ఈడబ్ల్యూ నుండి సెంటర్ అడ్మిన్ గారు మాట్లాడుతూ కౌన్సిలింగ్ సెంటర్స్ చాలా ఉన్నాయి మా దగ్గరకు వచ్చినటువంటి ఎవరైతే పిఎస్ నుండి వచ్చేటువంటి బాధితులు ఎవరైతే ఉన్నారో వాళ్లకి అంటే ఎక్కువ శాతం గృహించకు వచ్చినటువంటి వాళ్ళని మేము కౌన్సిలింగ్ చేయడం అనేది జరుగుతుంది తప్పకుండాకౌన్సిలింగ్సెంటర్వినియోగించుకోవాల ని చెప్పడం జరిగింది తర్వాత ఐసిపిఎస్ కవిత గారు కూడామాట్లాడుతూపిల్లలకోసంసంబంధించినటువం టి టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఉపయోగించుకోవచ్చు అనే విషయాన్ని చెప్పింద్రు అదే విధంగా హర్ష మాట్లాడుతూ ఉమెన్ ఎంపవర్మెంట్ గురించి మేము గ్రామస్థాయిలో విద్య ఆరోగ్యం అనే విషయాన్ని అందరికీ అవగాహన కల్పిస్తున్నామనే విషయాన్ని చెప్పారు తర్వాత బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ విజయ గారు మాట్లాడుతూ మహిళలను అంటే చిన్నప్పటి నుంచే ఆడపిల్లలను మగ పిల్లలు సపరేట్గా పెంచకుండా వాళ్లు మీరు సమానము అనే విషయాన్ని వాళ్లకు చెప్పాలి చిన్నప్పటి నుంచే వాళ్ళను ఆ దిశగా వాళ్ళని పెంచాలి. అలాంటప్పుడే మనకు ఈ స్త్రీ పురుష సమానత్వము మనము సాధించుకోవడానికి అవకాశం ఉంటుంది గ్రామస్థాయిలో ఉన్నటువంటి యువతకి కూడా మనం చెప్పాల్సిన బాధ్యత ఉంటుంది తర్వాత యువత కూడా ఎక్కువ మగ పిల్లలు చాలామంది డ్రగ్స్ కి తర్వాత ఆల్కహాల్ కి అదేవిధంగా ఫోన్ ,సైబరు నేరాలకు ఎక్కువగా అడిక్ట్ అవుతున్నారు. అలాంటి కూడా లేకుండా చూడాలని అలాంటి వాటి మీద ఎక్కువ అవగాహన కలిగి ఉండాలని అదే విధంగా స్పీడ్ గా వెళ్లి ఆక్సిడెంట్లు చేసినప్పుడు కూడా వాళ్లకు సరైనటువంటి శిక్షలు ఉంటాయి కాబట్టి చాలా జాగ్రత్తగా ఉండాలని వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో సార్ సంస్థ సిబ్బంది సరిత కృష్ణవేణి కవిత శ్రీనివాస్ రావు రాజేష్ శోభ స్వరూప అందరు కూడా పాల్గొనడం జరిగింది. సఖి భువనగిరి c.a లావణ్య దేవి మరియు సఖీ జనగామ c.a రేణుక గారు కూడా పాల్గొని వారు కూడా ఒక సన్మాన గ్రహీతలుగా ఉండడం జరిగింది. అందరూ గ్రామస్థాయిలో ఆట పోటీలలో పాల్గొన్నటువంటి మహిళలందరికీ కూడా ఒక మెమొంటో నుంచి బహుకరించడం వాళ్లను సన్మానించడం జరిగింది.

## భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం

## నిరుద్యోగ సమస్య పై,మతోన్మాద పాసిస్ట్ విధానాలకి వ్యతిరేకంగా పోరాడుదాం

మహా బుబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 21
మహాబూబబాద్ జిల్లాలో భగత్ సింగ్, రాజ గురు,సుఖ దేవ్ ల 94 వ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో కాగడాల ప్రదర్శనలు, సభలు జరుపండి పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాల రమేష్ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి, నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా,పరాయి పాలనను ఎదిరిస్తూ నవ యవ్వన ప్రాయం లోనే దేశ స్వాతంత్రం, సమానత్వం కోసం నవ్వుతు ఉరికంభం ఎక్కి ఉరితాడును ముద్దాడి తమ అమూల్యమైన ప్రాణాలని తృణా ప్రాయంగా దేశం కోసం అర్పించిన విప్లవకారులు భగత్ సింగ్, రాజగురు, సుఖ దేవ్ ల 94 వ వర్ధంతి సందర్భంగా ఇల్లందు మండలంలోని అన్ని గ్రామాలలో విస్తృతంగా సభలు, కాగడాల ప్రదర్శనలు నిర్వహించాలని యువతరానికి పిలుపునిచ్చారు. స్థానిక బట్టు అంజయ్య భవన్లో నిర్వహించిన ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్ ) సమావేశం జిల్లా అధ్యక్షుడు సామపాపయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా భగత్ సింగ్ ,రాజ్ గురు, సుగ్దేవుల 94 వ వర్ధంతి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోకాళ్ళ రమేష్



మాట్లాడుతూ పి వై ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామ మండల లో కాగడాలు, కొవ్వొత్తులతో ప్రదర్శనలు, గ్రూప్, కార్నర్ మీటింగ్ లు నిర్వహించాలని తెలిపారు. నేడు కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల మధ్య కులమతాల పేరుతో మంటలు రాజేస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేసి అశాంతిని నెలకొల్పడానికి కుట్రలు చేస్తుందని, మణిపూర్ రాష్ట్రంలో మతం పేరుతో మంటలు పెట్టి రాష్టాన్ని రావణ కాష్టం గా మార్చివేసిందని విమర్శించారు. ఒక సంవత్సర కాలంలో కోటి ఉద్యోగ అవకాశలు కల్పిస్తామని చెప్పి నేడు ఉన్న ఉద్యోగానికి రక్షణ లేకుండా చేసిందని, ఉద్యోగం రాకనిరుద్యోగులుఆత్మ హత్యలు చేసుకుంటున్నారని, నిరుద్యోగుల సమస్యను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఆవేదన చెందారు. దేశ ప్రగతిలో యువతని భాగస్వామ్యంచేసుకోవలసినపాలక ప్రభుత్వాలు,నేడు డ్రగ్స్, పబ్స్,గంజాయి, మత్తు పదర్థాలతో యువ శక్తిని నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. పెట్టుబడి దేశాల ఆధిపత్య పోరాటం లో భాగంగా మూడవ ప్రపంచం యుద్ధం వచ్చే సూచనలు ఉన్నాయని, కొత్తగా ఎన్నికైన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత నిరుద్యోగ యువతని లక్ష్యం చేసుకొని సంకెళ్లు వేసి దేశానికి తీసుకొచ్చి వదిలేస్తుంటే భారత ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉన్నాడో యువత ఆలోచన చేయాలనీ కోరారు. భగత్ సింగ్, రాజగురు, సుఖ దేవ్ ఇచ్చిన స్ఫూర్తితో పోరాడాలని యువతరానికి పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర నాయకులు తుడుం వీరభద్రం,జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య, సిహెచ్ గణేష్, గుడిబోయిన రమేష్, బండి ప్రభాకర్, తెల్లబోయిన కృష్ణ, చింత కృష్ణ, బాల్యం వెంకటేష్, కట్ల నాగరాజు లు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం కై పోరాడుదాం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ పిలుపు

- జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా మిసాల లింగం
- సారంగాపూర్ మండల అధ్యక్షులుగా బాదినేని మల్లేష్



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మార్చి 21

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఎస్ సి, ఎస్ టి, బిసి మైనారిటీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వ0చిత్ బహుజన్ ఆఘాడి (విభిఏ) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూరు నడి బొడ్డున అబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానిస్తే ఇంత వరకు ఒకరిని మాత్రమే అరెస్టు చేసి మిగత వాళ్ళు ఎంత మంది ఉన్నారు అసలు దాని వెనకలో కుట్ర ఏమి జరిగింది ఎవరు ఎవరు ఉన్నారు వల్ల అందరిని అరెస్టు చేయలేదు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు ఈక్కడ అధికారులు ప్రజాప్రతినిధులు లేరా అని అన్నారు వెంటనే వారిని గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు మీకు చాతా కాకుంటే మా వాళ్లకు వదిలి పెట్టాలని మేము చూసుకుంటామని గవ్వల శ్రీకాంత్ అన్నారు వెంటనే అరెస్టు చేయాలని లేకుంటే కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని అన్నారు చట్టం పై గౌరవం తో రూరల్ సీఐ పై నమ్మకం తో ఓపిక పడుతున్నామని లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలు ఒక్కటై రాజ్యాధికారం చేజిక్కుకోవాలని అన్నారు

బహుజనులు రాజ్యం కై రాజునై రాజ్య మేళలని అన్నారు పక్కొని జండ పట్టుకొని జై అనేదానికన్నా మనజండమనం పట్టుకొని రాజుకవచ్చుకదా అన్నారు ఈ దేశం లో రాష్ట్రంలో కులం మతం రిజర్వేషన్ ల పేరుతో కలిసున్న కులాలను మతలను రెచ్చగొట్టి ఓట్లు దండుకుని వాడు కుర్చీ మీద కూచొని రాజ్యమేలుతుంటే మనం వని జండా వని పేరు పట్టుకొనిజై అనుకుంటూ తిరుగుతూన్నమని అన్నారు

తిండి కొరకు చీపురు కట్ట ఉద్యోగాల కొరకు మనం కొట్లడుతే వాడు రాజై రాజ్యమేలుతున్నడని గవ్వల శ్రీకాంత్ అన్నారు

మూడు శాతం ఉన్నోడు చట్టాలను తయారు చేస్తున్నారు వాళ్ళు చెప్పింది చేస్తున్నామని అన్నారు అందుకే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బానిసగా మారకుండా బానిసత్వానికి అలవాటు పడకుండా ఏకే పార్టీ సేవన్ తుటకన్న పవర్ ఫుల్ ఆయుధాన్ని ఓటక్కును ఇచ్చారు కానీ తాత్కాలిక ప్రయోజనాల కొరకు మందు కో విందు కో తాకట్టు పెట్టి మీ మీ పిల్లల భవిష్యత్ ను తాకట్టు పెట్టీ జాతిని తాకట్టు పెట్టుకుంటున్నమని అన్నారు

కాబట్టి భవిష్యత్ లో పోరాటాలకు సిద్ధం కావాలని అదేవిధంగా స్థానిక ఎన్నికల్లో వర్డు మెంబర్ నుండి సర్పంచ్, ఎంపిటిసి, జడ్ పిటీసీ, అన్ని ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఎన్నికలలో పోటీ చేయడానికి హౌజ్ టాక్స్ కట్టుకొని క్యాస్ట్ సర్టిఫికెట్ అవసరమున్న పేపర్లు రెడీ చేసుకులోవాలని బీ పామ్ ఇవ్వడం జరుగుతుందని గవ్వల శ్రీకాంత్ అన్నారు బీ పామ్ కొరకు ఈ సెల్ 9492744055 నంబర్ కు పోన్ చేయాలని కోరారు

మరియు దళిత బహుజన పార్టీ (డిబిపి) పార్టీ నాయకులు ఎస్ సి, ఎస్ టి, బిసి మైనారిటీ నాయకులు అనంతుల స్వామి, ఎం డి సులమాన్ ఎమ్ డి సలీం మీసాల చంద్రయ్య గుడ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎర్రజెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయి

- బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు తిరగబడాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.21)
జనసముద్రం న్యూస్

భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో సిపిఎం పాలనలో గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని ఎర్రజెండాతోనే ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి.జహంగీర్ అన్నారు.బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన " ఓటర్ చేతన్యం - ప్రజా చైతన్య యాత్ర " సందర్భంగా అనాజిపురం గ్రామంలో గురువారం రాత్రి సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరుగగా ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా యండి.జహంగీర్ మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కులమం,మతోన్మాదం పేరు దేశంలో ప్రజల మధ్యన అలజడలు పెంచారని ఆవేదన వెలిబుచ్చారు.దేశవ్యాప్తంగా ఐక్యంగా ఉన్న ప్రజల మధ్యన అంతరాలను సృష్టించారని అన్నారు. మరోపక్క కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ప్రజల పైన భారాలు మోపుతూ ధరలు పెంచడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారని అన్నారు.

దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగి ప్రజలు కనీసం రెండు పూటల తిండి తినలేని పరిస్థితులు దాపురించాయని అన్నారు.ఈ మధ్యకాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అర్హులంగా పేదలకు మధ్యతరగతి ప్రజలకు భారంగా ఉన్నదని అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకంతో పాటు ప్రభుత్వ రంగాలను కూడా నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ ఎన్నికల హామీలను అమలు చేసే విధంగా తమ బడ్జెట్ లేదని,ఈ పరిస్థితిలో యాదాద్రి భువనగిరి జిల్లా సంక్షేమానికి,ప్రాజెక్టుల పూర్తికి ఒక్క పైసా కూడా కేటాయించలేదని అన్నారు.రానున్న కాలంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,దాసరి పాండు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,దయ్యాల నర్సింహ,పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మాజీ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగంటపాకశివ,ఈర్లపల్లి ముత్యాలు,ప్రజా సంఘాల జిల్లా నాయకులు వనం రాజు,చింతల శివ,వడ్డబోయిన వెంకటేష్,రాహుల్ సిపిఎం మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్,శాఖ కార్యదర్శిలు ఏదునూరి వెంకటేష్,కడారి కృష్ణ నాయకులుముచ్చపతిబాలయ్య,బొల్లెపల్లిస్వామి,కిషన్ ,నవీన్,బిక్షపతి,ప్రవీణ్,గణేష్,బాను,బాలరాజు తదితరు లుపాల్గొన్నారు.

అనంతరం గొర్రెలు తిరగబడతాయ్,బూతులాపురం అనే కళారూపాలు ప్రదర్శించారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 21

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో దేశానికి ఆదర్శం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య మహబూబాబాద్ జిల్లా నెహ్రూ సెంటర్ వద్ద టి పి సి సి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు మేరకు

ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% బిల్లు అసెంబ్లీలో ఆమోదం చేసిన శుభ సందర్భంగా మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగింది....

ఈ సందర్భంగాఅంజయ్య మాట్లాడుతూ.....

భారతదేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని సాహసవంతమైన నిర్ణయాలు తీసుకొని పనిచేస్తున్న వ్యక్తులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రథమ వరసలో ఉంటారని ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో బీసీల రాజకీయ విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం 42% రిజర్వేషన్ అమలు చేస్తా అని చెప్పిన మాట ప్రకారం అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలిపి అదే కాకుండా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి, అన్ని రాష్ట్రాల కంటే ముందు ఎస్సీ వర్గీకరఉం చేసిన ఘన చరిత్ర రేవంత్ రెడ్డి కి దక్కుతుందని, అదే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే అనేకమైన విప్లవాత్మమైన మార్పులు తీసుకొచ్చి సుమారుగా 65 వేల పైగా ఉద్యోగాలు నియమికలు పూర్తిచేసి గ్రూప్ వన్ ఉద్యోగం గ్రూప్-2 ఉద్యోగం ఇతర ఉద్యోగాలను కూడా సకలంలో పూర్తి చేసిన ఘన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వం గా ఉందని గత ప్రభుత్వం చేసినటువంటి అప్పులు తీర్చుకుంటూ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను కూడా అన్నిటినీ ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ సంపూర్ణంగా ప్రజలందరి మన్నాలు పొందుతూ పరిపాలన చేస్తుందని మాట్లాడం జరిగింది. అదే కాకుండా కొంతమంది వ్యక్తులు ముఖ్యమంత్రి మీద దుష్ప్రచారం చేస్తున్నారు

అవన్నీ మానుకోవాలి అన్ని తానే ఒక్కడే పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలబెట్టిన ఘనుడు ఘనా చరిత్ర గలడు రేవంత్ రెడ్డి అటువంటి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ సోల్జర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినికాపాడుకోవాలనిచెప్పి మాట్లాడడం జరిగింది..

నెహ్రూసెంటర్ వద్ద ధర్నా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న వారు..

టీపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గూగుల్ వెంకట్ నాయక్, టీపిసిసి ఓబీసీసీలు రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రామదాస్,

ఎస్టీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు బానంద్ ప్రసాద్ నాయక్, ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షులు మాందాటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం వీరన్న బండి వెంకన్న గాంధీ పురం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ రావిశేటి శేఖర్, దండం వెంకన్న టౌన్ ఉపాధ్యక్షులు బట్టు దేవ సింగ్ టౌన్ ప్రధాన కార్యదర్శి బండారు చిరంజీవి కాంగ్రెస్ పార్టీ నాయకులు సప్పిడి రంజిత్,

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సత్య మనోరమ్మ, మహిళా కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు అనంతుల రాజమ్మ మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కళావతి, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మ, సరస్వతి, గూగుల్ దేవి మాజీ వార్డ్ కౌన్సిలర్ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది...

# ఘనంగా ఎలిమినేటి శివారెడ్డి జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.21) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామం బిజెపి యువ నాయకుడు ఎలిమినేటి శివారెడ్డి జన్మదిన వేడుకలో పాల్గొన్న నాయకులు బిఆర్ఎస్ మండల కార్మిక అధ్యక్షులు అల్వ లింగారెడ్డి,బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు భరత్ రెడ్డి,కె.బస్వా రెడ్డి,జిట్ట భరత్ రెడ్డి,వాకిటి మధుసూదన్ రెడ్డి,ఆల్వ యశ్వంత్ రెడ్డి,కొమ్మగొని అఖిల్,పులగం కృష్ణారెడ్డి,ఎర్రంశెట్టి నరేష్,డాక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగం పొందిన కొల్లారి గ్రామానికి చెందిన నాందేవ్



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మార్చి 21

ఉట్నూర్ మండలంలోని కొల్లారి గ్రామానికి చెందిన చీవేట్ నాందేవ్ కష్టపడి చదివి ఇటీవల హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా ఉద్యోగం సాధించాడు. తల్లిదండ్రులు బంధువు మిత్రులు స్నేహితులు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి విభాగాలపై ప్రాజెక్టు అధికారి పివో కుష్బూ గుప్తా సమీక్ష సమావేశం



ఖానాపూర్ నియోజకవర్గ
జనసముద్రం న్యూస్ మార్చి 21

ఉట్నూర్ మండలంలోని కేవీ కాంప్లెక్స్ లోని సమావేశ మందిరంలోకాదిగూడనార్నూర్మండలాలపంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి విభాగాలపై ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్త సమీక్ష సమావేశం నిర్వహించి గిరిజన గ్రామాలలో త్రాగునీటి నిర్వహణ వీధులను నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను సూచించారు. ఇంటింటికి నీళ్లను అందించే బాధ్యతను వాళ్లకి ఇవ్వాలని తెలిపారు. అధికారులే త్రాగునీటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని అన్నారు. గ్రామాల వరకు రక్షిత మంచినీటి సరఫరా చేసి బాధ్యతను మిషన్ భగీరథ విభాగమే తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఉట్నూర్ నార్నూర్ గాదిగూడ మండలాలలో హ్యాబిటేషన్ గ్రామాలలోలో త్రాగు నీరు సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. అవసాలపై సమగ్రంగా సర్వే చేయాలని ఆదేశించారు . మిషన్ భగీరథ ద్వారా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అలాగే నీరు లేని గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని అన్నారు. క్లోరినేషన్ జరిగే విధంగా చూడాలని ఎం పి ఓలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ తానాజీ డిఈ శివ ప్రసాద్. డి ఎల్ పి ఓ ప్రభాకర్. ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీబీసీ రాష్ట్ర నాయకుల నియామకం.






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 21

మహబూబాబాద్ పట్టణంలో మహబూబాబాద్ జిల్లా భగత్ సింగ్ నగర్ లో తెలంగాణ బిషప్ కౌన్సిల్ యొక్క బ్రాంచ్ ఆఫీసు నందు జరిగిన రాష్ట్ర,జిల్లా కమిటీల బిషప్స్ కౌన్సిల్ మీటింగ్ లో టిబిసి ఫౌండర్ &ప్రెసిడెంట్ ఆర్చి బిషప్:ఆర్.విక్రమ్ పాల్ యొక్క ఆదేశానుసారంగా తెలంగాణ రాష్ట్ర కమిటీకి బిషప్: బి యోహన్ నాయక్ ని స్టేట్ జాయింట్ ట్రెజరర్ గా ఎన్నుకోవడం జరిగింది.అలాగే ఇప్పటివరకుమహబూబాబాద్ జిల్లా టీబీసీ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్న బిషప్: జీ.వి.ఇశ్రాయేలు గారిని తెలంగాణ రాష్ట్ర ఈస్ట్ జోన్ కి టీబీసీ చైర్మన్ గా నియమించడం జరిగింది.ఈ మేరకు ఆర్చ్ బిషప్ విక్రమ్ పాలు గారి చేతుల మీదుగా వారికి అపాయింట్మెంట్ లెటర్స్ అందించడం జరిగింది .

ఈయొక్క కార్యక్రమమునకు టీబీసీ రాష్ట్ర కమిటీ జనరల్ సెక్రెటరీ బిషప్: మల్సూర్ నాయక్ , జాయింట్ సెక్రెటరీ బిషప్:యేసు పాదం మహబూబాబాద్ జిల్లా జాయింట్ సెక్రెటరీ బిషప్: లాల్ సింగ్ , జిల్లా ట్రెజరర్ బిషప్ :డేవిడ్,బిషప్:కె.వి రూబెన్ పాల్ , సభ్యులు పాల్గొన్నారు.

గమనిక:- త్వరలో టీబీసీ వారు హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై నిర్వహించబోయే శాంతి ర్యాలీని బిషప్స్ అందరూ పాల్గొని జయప్రదం చేయగలరని కోరనైనది

# నేటి నుండి పదవ తరగతి పరీక్ష కేంద్రాలలివద్ద భారీ బందోబస్తు




జనసముద్రం న్యూస్ ప్రతినిధి మార్చి 21 జన్నారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పదవ తరగతి నేటి నుండిపదవ తరగతి పరీక్షలు రాయడంతో జన్నారంలో ఉన్న అన్ని పరీక్షా కేంద్రాల వద్ద నిగా కెమెరాలతో పాటు పోలీస్ బందోబస్తు నిర్వహించామని ఎలాంటి క్రాఫింగుకు పాల్పడకుండా పదో తరగతి పరీక్షలు పైచర్యలు తీసుకున్నామని జన్నారం మండల మండల ఎంఈఓ విజయ్ కుమార్ మరియు మండల తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఎస్సై రాజ వర్ధన్ విలేకరులతోసమావేశంలో వారు చెప్పారు

# బీబీనగర్ తహశీల్దార్ ను సస్పెండ్ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా
(మార్చి.21) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలో ఫీల్డ్ లో ప్లాట్లు ఉన్నప్పటికి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా పాసుబుక్ డేటా కరెక్షన్ ద్వారా పాసుబుక్స్ జనరేషన్ కు బాధ్యులయిన తహశీల్దార్ ను జిల్లా కలెక్టర్ హనుమంతరావు సస్పెండ్ చేశారు.రెవెన్యూ అధికారులు తప్పిదాలుచేసినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మస్జీద్ ఏ చౌక్ లో ఇఫ్తార్ విందు



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

భువనగిరి పట్టణం లోని స్థానిక మస్జీద్ ఏ చౌక్ లా ఇఫ్తార్ విందు కార్యక్రమం ముజఫ్ఫర్ నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమం లొ ముఖ్య అతిగా గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ పాల్గున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించడం చాల సంతోషం కరం అని తెలిపారు ఈ కార్యక్రమం లొ సైఎద్ వాసిమ్ జావీద్. అక్తర్.మొయిన్.నజీమ్ సాబ్. నాదీమ్. ఆమెర్ తదితరులు పాల్గున్నారు.

# పదవ తరగతి పరీక్షల సరళని పరిశీలించిన, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 21

మహబూబాబాద్ జిల్లా, నేటి నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల సరళిని మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలో పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్యం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందన్నారు,

జిల్లాలో (8183 )కి గాను పరీక్షలకు హాజరైన వారి సంఖ్య (8176) కాగా (7) గైహాజరయ్యారు, 99.91, శాతం నమోదు అయ్యింది,

జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, కేసముద్రం, కురవి, మహబూబాబాద్ మండలాలలో పరీక్షలను పరిశీలించారు,

# సీతక్క పై కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ప్రచారం సహించబోము



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మార్చి 21

కొంతమంది కావాలని ఉమ్మడి ఆదిలాబాద్ ఇన్చార్జ్ మంత్రి సీతక్క పై మరియు కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారాలు చేస్తూ ఆదిలాబాద్ ఇన్చార్జ్ మంత్రిగా తప్పియాలని చూస్తున్నారని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అలాంటి చర్యలు తప్పుడు ప్రచారం మానుకోవాలని ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన ఆదివాసుల పక్షాన గిరిజనుల పట్ల గిరిజనేతరుల పక్షాన సీతక్క అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రతి కార్యకర్తను ప్రతి నాయకుడి నీ కలుపుకొని పోతుంటే అభివృద్ధిని జీర్ణించుకోలేక సీతక్క పై తప్పుడు ప్రచారం చేస్తూ ఆమెను మరియు కాంగ్రెస్ పార్టీనీ బద్నాం చేస్తూ కొంత మంది ఇబ్బంది పెడుతున్నారని ఇప్పటికైనా దుష్ప్రచారాలు ఆపి పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని సీతక్క ని ఆదిలాబాద్ ఇన్చార్జిగా కొన సాగిస్తే నె ముందు ముందు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ఎస్టీ సెల్ కన్వీనర్ సునీల్ జాదవ్ అన్నారు.

# అడవుల్లో పేలిన మందు పాతర



జనసముద్రంన్యూస్ వెంకటాపురం మార్చి 21: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో శుక్రవారం మందు పాతర పేలింది. దీంతో జిల్లావాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంకటాపురం మండలం వీరభద్రవరం సమీప అటవీ ప్రాంతంలో వంట చెరుకు కోసం వెళ్లిన క్రమంలో ఒక మందు పాత్ర హఠాత్తుగా పేలిన సంఘటన చోటు చేసుకుంది. ఈ పేలుడు ధాటికి ఇప్పగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల కృష్ణమూర్తి అనే వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. వెంటనే వైద్యం కోసం వెంకటాపురం ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు మరియు అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.

ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ మందు పాత్ర మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ బాంబు కావచ్చని అనుమానిస్తున్నారు.

ఈ సంఘటనతో స్థానికుల్లో భయాందోళన వ్యాపించింది.

# చొప్పదండి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన మామిడాల సురేందర్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

మండల కేంద్రంలోని, పోలీస్ స్టేషన్లో చొప్పదండి ఎస్ఐగా మామిడాల సురేందర్, శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో పలువురు ఎస్సై లు బదిలీలో భాగంగా కరీంనగర్ వన్ టౌన్ లో ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న, మామిడాల సురేందర్ చొప్పదండికి బదిలీ కాగా ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎస్సై గొల్లపల్లి అనూష కరీంనగర్ కమిషనరేట్ కు అటాచ్ చేశారు. నూతనంగా చొప్పదండి పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించిన ఎస్సై మామిడాల సురేందర్ మాట్లాడుతూ..

చొప్పదండిలో శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లవేళలా అందుబాటులో ఉండి పర్యవేక్షిస్తానని తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ల బిల్లు జాగృతి పోరాట ఫలితమే

## - జాగృతి నాయకులు మ్యాకల తిరుపతి



చొప్పదండి(జనసముద్రం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉపాధి, రాజకీయ రిజర్వేషన్లు పెంచే లక్ష్యంతో రెండు వేరు వేరు బిల్లులను ప్రవేశపెట్టింది. ఈ నిర్ణయం తెలంగాణ జాగృతి చేసిన, నిరంతర పోరాట ఫలితమని, తెలంగాణ జాగృతి నాయకులు మ్యాకల తిరుపతి విలేకరులతో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను ఒకే బిల్లులో కలిపితే అన్యాయం జరుగుతుందని, వేర్వేరు బిల్లులు ప్రవేశపెట్టాలని, జాగృతి వ్యవస్థాపకురాలు ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితమే అన్నారు. బిల్లులు ప్రవేశపెట్టడమే కాకుండా, రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలు, అయ్యేవరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# విద్యార్థులకు పెన్నులు పంపిణీ



చిగురుమామిడి జన సముద్రం న్యూస్ మార్చి 21: ఈరోజు చిగురుమామిడి మండల కేంద్రంలో మరియు ఇందుర్తి గ్రామంలో zphs పాఠశాలలో పదో తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర రవాణా & బీసీ మంత్రిత్వ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారీ ఆదేశాల మేరకు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి గారితో పాటు చిగురుమామిడి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని వేణుగోపాల్ గారు విద్యార్థిని విద్యార్థులకు (ఆల్ ద బెస్ట్ ) చెప్పి పెన్నులు పంపిణీ చేసి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది... ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్లె రవీందర్ ,హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బోడిగే పరశురాములు, మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, ఇందుర్తి గ్రామ అధ్యక్షులు చింతపుల్ల నరేందర్ ,మండల యూత్ ప్రధాన కార్యదర్శి జిల్లాల రమేష్ ,మండల నాయకులు అందే సురేష్, గ్రామ యూత్ నాయకులు ప్రశాంత్, శ్రీనివాస్, చింటూ శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీరామనవమి, పట్టాభిషేకం ఉత్సవాలకు ఏర్పాట్లను ఈనెలాఖరివరకు పూర్తి చేయండి.

## సంబంధిత అధికారు లనుఆదేశించిన భద్రాచలం ఆర్డీవో.



జనసముద్రం న్యూస్ మార్చ్ 21
బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం

శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు మహా పట్టాభిషేకం మహోత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తమకు అప్పగించిన పనులను ఈనెల 31 వరకు సంబంధిత అధికారులు దిగ్విజయంగా పూర్తి చేసి తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు సంబంధిత అధికారులకు ఆదేశించారు.

శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో వచ్చేనెల 06 మరియు 07 తేదీలలో జరిగే శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం మరియుపట్టాభిషేకంమహోత్సవాలకుచేపట్టవలసిన కార్యాచరణపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సంబంధిత అధికారులతో డివిజన్ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా అధికారులకు ఆదేశించిన మేరకు కళ్యాణ జరుగు మిథిలా స్టేడియంలో కళ్యాణ మండపాన్ని 24 సెక్టార్లుగా విభజించడం జరిగిందని, ప్రతి సెక్టార్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తుల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు అన్నారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా ప్రత్యేక అధికారులు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండా పటిష్ట భారీకేట్లు ఏర్పాటు చేయాలని అలాగే భక్తులకు ఆన్లైన్ ద్వారా లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించడం జరిగిందని అదేవిధంగా ఆన్లైన్ ద్వారా టికెట్లు విక్రయాలు చేపట్టాలని అన్నారు. సెక్టర్ లో విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించడం జరుగుతుందని అలాగే ఇప్పటివరకు విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేస్తామని పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 జోన్లుగా విభజించడం జరిగినందున దానికి సంబంధించిన అధికారులను కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. అలాగే వచ్చే భక్తులకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా ముఖ్యంగా మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, దాదాపు 200 మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరా పర్యవేక్షణకు 30 మంది, మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించినందున ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అన్నారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని, అలాగే రిస్కుటీములను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదారిలోకి లోతుకు వెళ్లకుండా పటిష్ట భారీ ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజయితగాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని అందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాల పంపిణీ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గతం కంటే ఈసారి 60 చొప్పున తలంబ్రాలు, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు అందరికీ అందే విధంగా చూడాలని, పోలీస్ సహకారంతో మొబైల్ తలంబ్రాల కౌంటర్లు కూడా ఏర్పాట్లు చేయాలని, దేవస్థానం ఈవో ను ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమరచారము అందించేందుకు 25 సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ కు ఆదేశించారు. సంబంధిత అధికారులు సీతారామచంద్రస్వామి కళ్యాణము మరియు పట్టాభిషేకము అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కళ్యాణ వేడుకలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు.

పర్ణశాలలో కూడా జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం వేడుకలను కూడా సంబంధిత అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, పర్ణశాల వెళ్లే దారిలో తూరుబాక వద్ద బ్రిడ్జి పనులు నడుస్తున్నందున భక్తుల వాహనాలు వెళ్లే విధంగా తాత్కాలికంగా రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్, ఇరిగేషన్ ఈ ఈ రాంప్రసాద్, వివిధ మండలాల తాసిల్దారులు, ఎంపీడీవోలు మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘట్కేసర్ లో ఎస్సీ వర్గీకరణ,బీసీ రిజర్వేషన్ బిల్లుపై విజయోత్సవ ర్యాలీ

**- ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల్ యాదవ్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ**

**- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్**






మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.21)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:–

తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లుపై మరియు ఎస్సీ వర్గీకరణ తీర్మానం ఆమోదించిన సందర్భంగా ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల యాదవ్ ఆధ్వర్యంలో శు క్రవారం రోజున ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని శివారెడ్డి గూడ నుంచి ఘట్కేసర్ బస్ స్టాప్ వరకు విజయోత్సవ ర్యాలీ మరియు పాలాభిషేకం కార్యక్రమానికిముఖ్యఅతిథిగామేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,సహకార బ్యాంకు చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి,బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ సభ్యులు సిహెచ్ మచ్చెందర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ మాజీ సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మక్ అజయ్,మేడ్చల్ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్,పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,కీసర గుట్ట ఆలయ డైరెక్టర్ సామల అమరేందర్,మాజీ ఎంపీటీసీ లు కందుల కుమార్ ముదిరాజ్,రూప్ సింగ్ నాయక్,మాజీ కౌన్సిలర్లు కడపోల్ల మల్లేష్,కూతాడి రవీందర్,ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజు ముదిరాజ్,డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కవాడి మాధవ రెడ్డి,రైతు సమన్వయ కమిటీమాజీఅధ్యక్షుడుకొంతం అంజిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు బొక్క ప్రభాకర్ రెడ్డి,బర్ల దేవేందర్ముదిరాజ్,వేములపరమేష్గౌడ్,మేడబోయి న జంగయ్య ముదిరాజ్,గడీల సంజీవ రెడ్డి,సహకార బ్యాంకు డైరెక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి,బి బ్లాక్ మహిళా మాజీ నాయకురాలు బర్ల అనిత,కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు లతా రెడ్డి,మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఫరూక్ భాయ్,యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్,సేవాదళ్అధ్యక్షులురాజారత్నం,మైనారిటీసెల్సీనియర్నాయకుడుఅబ్దుల్ఖయ్యూమ్,యూత్ ఉపాధ్యక్షుడురఫీయుద్దీన్,గయారువిశ్వనాథ్,కె.నర్సింగ్ రావ్,బొక్క సత్తి రెడ్డి,మేకల సునీల్ కుమార్ నరసింహ,డొంకని శంకర్ గౌడ్,కవాడి వామన్ రెడ్డి,నాయకులు గోద గణేష్ యాదవ్,కడపోల్ల రాజు,సుధాకర్,చంద్ర మోహన్,శివ,గోపాల్ గౌడ్,సల్మాన్రాజ్,కుందంసాయి,నరసింహ,రాజు,సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151

జనసముద్రం న్యూస్

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

Telugu Daily

जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్

విలేఖరులు కావలెను

జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..

www.janasamudram.com

www.epaper.janasamudram.com

సంప్రదించండి..9494184136

# మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హయాంలో ఏ ఒక్క రైతును ఆదుకోలేదు

## ప్రజలు నిన్ను మర్చిపోయారని కపట ప్రేమ చూపిస్తున్నావు -మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
నిన్నటి రోజున మండలంలోని మల్లన్నపల్లెలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఎండిన పంట పొలాలను పరిశీలించడం చూస్తుంటే హంతకుడే సంతాపసభ పెట్టినట్లుందని మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్ విమర్శించారు.



మీరు అధికారంలో ఉన్నప్పుడు పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు మీ దగ్గరికొస్తే వడగండ్ల వానలు పడి నష్టపోయారు అనుకోండన్న మీ మాటలను ఈ నియోజకవర్గ రైతులు ఇంకా మర్చి పోలేదన్నారు. వరదకాలువకు తూములు ఏర్పాటు చేసి నాన్ కమాండ్ ఏరియాకు నీరు అందిస్తామని అట్టహాసంగా అప్పటి మంత్రి ఈటెల రాజేందర్ తో కలిసి శంకుస్థాపన చేసి తట్టెడు మట్టి కూడా తీయలేని నువ్వు రైతుల కోసం మాట్లాడటం నవ్వొచ్చే అంశమన్నారు.
వడగళ్ల వానలతో నియోజకవర్గంలో నష్టపోయిన రైతులకు నష్టరిహారం చెల్లిస్తామని సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ రామడుగులో ఇచ్చిన మాటను కూడా నిలబెట్టుకోలేదని, అప్పుడే రైతుల పట్ల నీకున్న సోయి ఏపాటిదో తెలిసిందన్నారు. కానీ మా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గెలిచిన వెంటనే వరద కాలువకు తూము పనులను గుమ్లాపూర్ గ్రామంలో భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి నియోజకవర్గంలోని 26 వేల ఎకరాలకు సాగునీరు అందించే పనులను ప్రారంభించడంతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని నిత్యం అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఏదో రైతులు, ప్రజలు నన్ను మర్చిపోయేలా ఉన్నారని కపట ప్రేమ చూపిస్తూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నావు కానీ నీ హయాంలో ఒక్క రైతును ఆదుకున్న పాపాన పోలేదన్నారు.

# మహిళలకు 'చేయూత" వరం లాంటిది

- **మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలి**
- **చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం.**
- **సర్వయ్య, రూరల్ సిఐ మహబూబాబాద్**

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 21
మహబూబాబాద్ పట్టణ పరిధిలోమహిళలకు చేయూత వరం లాంటిదని మహబూబాబాద్ రూరల్ సర్కిల్ఇన్స్పెక్టర్ సర్వయ్య అన్నాడు. గురువారంనాడు జంగిలిగొండలో చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రారంభించిన కుట్టుమిషన్ శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ గుండెలరాజు సారధ్యంలో చామకూరి సాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ సర్వయ్య మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళ పాత్ర కీలకన్నారు. పురుషాధిక్య ప్రపంచంలో మహిళ తన ప్రాముఖ్యతను చాటుకోవడానికి ప్రయత్నిస్తోందన్నారు. మహిళలు ఈకుట్టు మిషన్ శిక్షణ ద్వారా ఆర్థికంగా వృద్ధిచెందడమే కాకుండా



కుటుంబానికి ఆసరాగా నిలిచి ఆత్మగౌరవంతో బ్రతుకుతారన్నారు.
కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారప్రతినిధి దేవరం ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు అంతా గ్రామంలోని యువతదే అన్నారు. గ్రామ యువత ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామాభివృద్ధికి పాటుపడుతూ తమ చిత్తశుద్ధిని చాటుకుంటున్నారని కొనియాడారు.
ఇంకా ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్



ఎస్సై దీపికారెడ్డి, శంతన్ రామరాజు, లోకేష్, పంజాల సురేష్, మట్టిగజం వీరేశ్, భూం హరీష్, పైండ్ల మదు, గోల్కొండ సతీష్, చామకూరి యాసీన్, గోల్కొండ శ్రీకాంత్, కోయ్యాల అనిల్, పెరుమండ్ల ప్రతాప్ ,కొమ్మరాజుల భరత్, పైండ్ల రాధాకృష్ణ, పంజాల సందీప్, పోతుగంటి రమణాచారి, ఇరుగు ప్రభాస్, కుంట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కారు చారిత్రక నిర్ణయం







- **మూప్పై సంవత్సరాల సమస్యకు పరిష్కారం చూపిన ఘనత ముఖ్యమంత్రిది**
- **బీసీ బిల్లుతో బలహీన వర్గాలకు మరింత రాజకీయ అవకాశాలు**
- **అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం**
- **-విజయోత్సవ ర్యాలీలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(మార్చి 21) జనసముద్రం న్యూస్
పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లి మసీదు నుండి కొర్రెముల చౌరస్తా వరకు,ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో శివారెడ్డి గూడ నుంచి ఘట్కేసర్ బస్ స్టాప్ వరకు పోచారం మున్సిపాలిటీ మరియు ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపు,ఎస్సీ వర్గీకరణ అంశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల్ యాదవ్,ఘట్కేసర్ మండల సహకర బ్యాంక్ ఛైర్మెన్ సింగిరెడ్డి రామ్ రెడ్డి,ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక అజయ్,
మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్,ఘట్కేసర్,పోచారం మున్సిపాలిటీ,మాజీ కౌన్సిలర్లు, కంటెస్టెంట్ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్,ఎస్సీ సెల్,బీసీ సెల్,మైనారిటీ సెల్ మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండించండి

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ మార్చి 21
మహాబూబాబాద్ జిల్లాలో పీడిఎస్యు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రేవంత్ సర్కార్ ప్రవేశపెట్టినటువంటి రాష్ట్ర బడ్జెట్లో భాగంగా విద్యారంగానికి 7.57% నిధులను కేటాయించడాన్ని నిరసిస్తూ తక్షణమే బడ్జెట్ సవరణ చేసి విద్యారంగానికి కనీసం20 శాతం నిధులు కేటాయించాలని( పీ డి ఎస్ యు ) ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం. అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా ముందస్తు సమాచారంతో జిల్లాలలో పి డి ఎస్ యు విద్యార్థి నాయకులను అరెస్టులు చేయడం అప్రజా స్వామికమని అలాగే అసెంబ్లీ ఆవరణలో ముట్టడికి వచ్చినటువంటి విద్యార్థి నాయకులను పోలీసు బలగాలతో బలవంతపు అక్రమ అరెస్టులను చేసి హైదరాబాదులోని కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని రేవంత్ రెడ్డి ప్రజా పాలన తీరుతెన్నలను బట్టబయలు చేసిందని విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులు, గమనించాలని అలాగే విద్యాశాఖకు మంత్రిని



కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, గురుకులాలకు సొంతభవనాలను నిర్మించాలని పి డి ఎస్ యు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. లేనియెడల భవిష్యత్తులో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేసి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని పి డి ఎస్ యు విద్యార్థి సంఘంగా రేవంత్ సర్కరణ హెచ్చరిస్తున్నాము

# పాఠశాలకు వంట సామాగ్రి అందజేత

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
ఇటీవల కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మండలంలోని గుమ్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించగా మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంట సామాగ్రి పాడైపోయిందని పాఠశాల యాజమాన్య కమిటీ కలెక్టరు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కలెక్టర్ చొప్పదండి తహసిల్దార్ నవీన్ కుమార్ కు అవసరమైన సామాగ్రి అందించాలని సూచించారు. ఆయన స్వంతంగా ఇరవై వేల రూపాయల విలువైన మధ్యాహ్న భోజన వంట సామాగ్రిని పాఠశాలకు అందచేశారు. ఇట్టి కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్



మునిగల రాజేందర్,ఆకుల సతీష్, పెరుమండ్ల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఇన్వార్డ్లో చింతల వరకుమార్

## ఉద్యోగ విధుల్లో వినోదం సెల్ ఫోన్ వీడియోలతో కాలక్షేపం

జనసముద్రం న్యూస్ మార్చి 21 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్) పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఇన్వార్డ్ లో పనిచేస్తున్న చింతల వరకుమార్ ప్రతిరోజు ఉద్యోగ విధుల్లో సగం సమయం ఫోన్ లో వీడియోలు చూస్తూ కాలక్షేపం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్న కూడా ఏమాత్రం అతనిలో మార్పు రావడం లేదని నిరంతరం వందల మంది ప్రజలు వివిధ పనుల కొరకు కలెక్టర్ కార్యాలయానికి వస్తూ వెళ్తూ ఉంటారు ఇలా వచ్చేవారు ఫిర్యాదులతో కార్యాలయం ఇన్వార్డులోకి వెళ్ళిన సందర్భంగా ఇన్వర్డ్ సిబ్బంది అయినా చింతల వరకుమార్ సెల్ ఫోన్ లో వీడియో చూస్తూ ఉండటం పలు సందర్భాల్లో ప్రజలు గమనించారు. ఈ వర కుమార్ పైన గతంలో కూడా చాలా ఆరోపణలు వచ్చిన సందర్భాల్లో ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని ..! ఒక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే ఇన్వర్డ్ లో ఉద్యోగి విధుల నిర్వహణలో ఇలా ఉంటే ఎలా



అని ? కలెక్టర్ కార్యాలయం వచ్చే జనాలు మాట్లాడుకుంటున్నారు. వర కుమార్ ఉద్యోగ వ్యవహార శైలి గురించి ఉన్నతాధికారులు ఏం చేస్తారో ? చూడాలి.

# పరీక్షలు బాగా రాసి రాష్ట్రం యొక్క పేరును,తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలి

**పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.21)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:
పదవ తరగతి పరీక్షలు శుక్రవారం రోజు నుండి ప్రారంభం అయిన సందర్భంగా పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకి ఆల్ ది బెస్ట్ తెలియజేసిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ముందుగా పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు (ఆల్ ది బెస్ట్) తెలియజేస్తూ ప్రతి ఒక్కరు పరీక్షలు మంచిగా రాసి తెలంగాణ రాష్ట్రం యొక్క పేరును మరియు తల్లితండ్రుల పేరును నిలబెట్టాలని,అదేవిధంగా ప్రతి ఒక్కరు పరీక్షలలో పాసై ఉన్నత స్థాయిలో నిలవాలని ఈ సందర్భంగా



కోరారు,మరియు ప్రతి ఒక్కరు పరీక్ష కేంద్రానికి సరిఅయినా సమయానికి వెళ్లి పరీక్షకు హాజరు కావాలని కోరారు.

# కార్గో ద్వారా భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు

## ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలి – చిలువేరు సమ్మయ్య గౌడ్

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 21
మహాబూబబాద్ జిల్లా కేసముద్రం మండలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలంలో ఏప్రిల్ 6న సీతారాముల కళ్యాణం జరుగుతుండగా,
ఈ కార్యక్రమానికి వెళ్లలేని భక్తుల కోసం స్వామివారి కల్యాణ తలంబ్రాలను టిజీఎస్ఆర్టిసి కార్గో సేవల ద్వారా బుక్ చేసుకుని,వాటిని పొందవచ్చని కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ తెలిపారు. శుక్రవారం కేసముద్రంలో స్వామివారి కల్యాణానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీ లోని కార్గో కార్యాలయంలో ముందస్తుగా భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాల కోసం రూ.151 చెల్లించి బుక్ చేసుకోవాలని తెలిపారు.
.మున్సిపాలిటీలోని, మండల కేంద్రంలోని ప్రజలందరూ ఆ సీతారాముల కరుణాకటాక్షాలు పొందాలని



ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు చిలువేరు సమ్మయ్య గౌడ్.పూర్తి వివరాల కోసం కేసముద్రం కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వేలాద్రి సెల్ నెం 9154298968, కార్గో ఆఫీస్ నెంబర్ 9100477150, కేసముద్రం 91214 44477 నంబర్లను సంప్రదించాలని సూచించారు..

# కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని

# నూతన ఎస్సై ల నియామకం

- **చొప్పదండి నూతన ఎస్సైగా యం. సురేందర్**
- **రామడుగు నూతన ఎస్సైగా కె. రాజు**
- **గంగాధర నూతన ఎస్సైగా బి. వంశీకృష్ణ**

కరీంనగర్(జనసముద్రం న్యూస్):
ఇటీవల జరిగిన బదిలీల్లో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని చొప్పదండి నియోజక వర్గానికి నూతన ఎస్సైలుగా.. చొప్పదండి నూతన ఎస్సైగా మామిడాల సురేందర్ నియమించబడ్డారు. రామడుగు నూతన ఎస్సైగా కె. రాజు నియమించబడ్డారు. గంగాధర నూతన ఎస్సైగా బి. వంశీకృష్ణ నియమించబడ్డారు.
వీరు శుక్రవారం నాడు కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలంను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram